



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 185 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 16 మార్చి 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## మోదీ కళ్లకు ట్రంప్ 'గంతలు'




**వాషింగ్టన్ :** అమెరికా అంటే అత్యంత డెవలప్ అయిన దేశం.. రోడ్ల మీద మనుషుల కంటే కార్లు ఎక్కువగా కనిపించే అగ్ర రాజ్యం.. ప్రపంచం నలు మూలల నుంచి ప్రజలు వచ్చి సెటిలైన ప్రాంతం.. ప్రపంచ కుబేరులంతా ఉండే దేశం.. కానీ, అక్కడా పేదరికం ఉంటుంది.. పేదలు ఉంటారు.. బిక్షం అడుక్కునే వారు ఉంటారు.. రోడ్లపై గుంతలు కూడా ఉంటాయి. అది అమెరికా రాజధాని వాషింగ్టన్ అయినా సరే.. మన దేశంలో ఏదైనా ప్రతిష్ఠాత్మక సదస్సు కోసం వివిధ దేశాల నేతలు పర్యటనకు వస్తే భారత్ లోని నగరాలను అత్యంత సుందరంగా ముస్తాబు చేస్తుంటారు. పేదలు కనిపించకుండా చూస్తారు.. రోడ్లపై గుంతలు లేకుండా చేస్తారు.. మరి అమెరికాలో.. ? సహజంగానే అత్యంత సుందరంగా ఉండే దేశం కాబట్టి ప్రత్యేకంగా చేయాల్సిందేమీ లేదనుకుంటాం.. కానీ, మన దేశంలో లాంటి పరిస్థితే అక్కడా ఉందని ఊహించుకోవచ్చు. ఎందుకంటే..? ట్రంప్ అంటేనే సంచలన వ్యాఖ్యలకు పెట్టింది పేరు.. ఎలాంటి అంశాన్నయినా కుండబద్దలు కొట్టినట్లు చెప్పడం ఆయన తీరు.. రెండోసారి అధ్యక్షుడు అయ్యాక

మిగతా 2

## లొంగిపోతే బతికి ఉంటారు

### ఉక్రెయిన్ సైనికులకు పుతిన్ హెచ్చరిక



**రష్యా :** ఉక్రెయిన్‌తో యుద్ధంలో కాల్పుల విరమణ ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న వేళ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కుర్స్క్ ప్రాంతంలో పోరాడుతున్న ఉక్రెయిన్ సైనికులు లొంగిపోవాలని పుతిన్ శుక్రవారం పిలుపునిచ్చారు. ఉక్రెయిన్ సైనికులు లొంగిపోతే వారు బతికి ఉంటారని రష్యా అధ్యక్షుడు అన్నారు. అంతకు ముందు పుతిన్‌తో సంభాషణ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉక్రెయిన్ సైనికులపై కనికరం చూపాలని పుతిన్ కు విజ్ఞప్తి చేశారు. కుర్స్క్ లో ఉక్రెయిన్ దళాలను రష్యా దళాలు చుట్టుముట్టాయని ట్రంప్, పుతిన్ ఇద్దరూ చెప్పారు. ఈ క్రమంలో తన సైన్యంపై ఒత్తిడి పెరుగుతోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అంగీకరించారు. మానవతా

మిగతా 2

## నాయకుడొచ్చాడన్న నమ్మకం బలపడింది

### పవన్‌పై చిరు కామెంట్స్ వైరల్!



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామం వద్ద 50 ఎకరాల ప్రాంగణంలో "జయకేతనం" పేరుతో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ జరిగిన సంగతి తెలిసిందే. ఈ సభలో అశేషంగా తరలివచ్చిన జనసైనికులను ఉద్దేశించి ఆ పార్టీ అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా పార్టీ ప్రస్థానం గురించి, రాష్ట్ర రాజకీయాల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. అవును... పిఠాపురంలో శుక్రవారం నిర్వహించిన జనసేన పార్టీ ఆవిర్భావ సభలో అశేషంగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలను, అభిమానులను ఉద్దేశించి పవన్ కల్యాణ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా పలు సంచలన వ్యాఖ్యలే చేశారు. ఇందులో

మిగతా 2

## ప్రశాంత్ కిశోర్ పుంజుకున్నారా



**బీహార్ :** బీహార్ రాజకీయానికి రంగం సిద్ధం అవుతోంది. ఈ ఏడాది అక్టోబర్ నవంబర్ నెలలో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి ఎన్నికలు రాజకీయంగా అతి పెద్ద సమరానికి వేదిక కానున్నాయి. బీహార్ లో అయిదేళ్ల పాటు అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి మళ్ళీ గెలవాలని చూస్తోంది. అయితే యాంటీ ఇంకెంబెన్సీ కూటమిని ఇబ్బంది పెడుతోంది. ఇక విపక్షంలో ఉన్న ఆర్జేడీ ఈ అవకాశాన్ని సొంతం చేసుకోవాలని చూస్తోంది. ఇండియా కూటమిగా రంగంలోకి దిగబోతున్న ఆర్జేడీ నాయకత్వంలోని కూటమి ఈసారి గెలుపు తమదే అంటోంది. ఈ రెండు పార్టీల మధ్య కొత్త పార్టీగా రాజకీయ విశ్లేషకుడు ప్రశాంత్ కిశోర్ పార్టీ కూడా రేసులో ఉంది. జన సురాజ్ పేరుతో ఆయన రెండేళ్ళ ముందే పార్టీ పెట్టి రాజకీయ అరంగేట్రం చేశారు. తొలిసారి ఆయన ఎన్నికల బరిలోకి దిగబోతున్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇక లేటెస్ట్ గా చూస్తే కనుక ఒక సర్వే బీహార్ లో రాజకీయ పరిస్థితిని అద్దం పట్టేలా ఉంది. ఈ సర్వేలో విశేషం ఏంటి అంటే

మిగతా 2

## కమనీయం.. శ్రీనివాసుడి కల్యాణం



- ఆధ్యాత్మిక నగరి తిరుమలను తలపించిన వెంకటపాలెం
- స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు
- హాజరైన గవర్నర్ అబ్దుల్ నజీర్, టీటీడీ చైర్మన్, ఈవో
- తిరుమల ఆలయం నుంచి తెచ్చిన 50 వేల చిన్న లడ్డూలు పంపిణీ

**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి కల్యాణ మహోత్సవం అమరావతి రాజధానిలో కనులపండువగా జరిగింది. రాజధాని పరిధి వెంకటపాలెంలో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో తొలిసారిగా శ్రీనివాసుడి కల్యాణాన్ని శనివారం సాయంత్రం టీటీడీ వైభవోపేతంగా నిర్వహించింది. విద్యుత్ కాంతుల ధగధగలతో వెలుగులీనుతున్న ప్రాంగణంలో కల్యాణ మహోత్సవాన్ని చూస్తూ భక్తజన సందోహం పులకరించిపోయింది. అన్నమయ్య సంకీర్తనలు, వేద మంత్రోచ్ఛరణలతో రాజధాని ఆధ్యాత్మిక నగరిని తలపించింది. కల్యాణ మహోత్సవానికి సీఎం చంద్రబాబు సంప్రదాయబద్ధంగా పట్టు పంచె ధరించి సతీ సమేతంగా హాజరయ్యారు. అధికారులు ప్రకటించిన షెడ్యూల్ కంటే 17నిమిషాలు ముందుగానే, సాయంత్రం 5:43 గంటలకే వెంకటపాలెంలోని ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడికి వచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మంత్రులు, టీటీడీ సిబ్బందితో కలిసి సాదరంగా ఆహ్వానించారు. చంద్రబాబు, గవర్నర్ తిరునామధారణ చేయించుకున్నారు. అనంతరం శ్రీవారి ఆలయం నుంచి మంగళవాయిద్యాల నడుమ ముఖ్యమంత్రి దంపతులు ఊరేగింపుగా

మిగతా 2

## శవం దగ్గర పుట్టిన పార్టీ వైసీపీ

**మరో శవంతో అధికారంలోకి వచ్చింది**
**టీడీపీ కార్యకర్త హత్యపై నారా లోకేశ్ ఆగ్రహం**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** చిత్తూరు జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త రామకృష్ణ హత్యను మంత్రి లోకేశ్ ఖండించారు. ఈమేరకు

## రాజు ప్రజల్లోకి వెళ్లకపోతే.. కోటరీ.. కోటా మిగలదు

**జగన్‌ను ఉద్దేశించి సాయిరెడ్డి ట్వీట్**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ అధ్యక్షుడు జగన్ చుట్టూ ఉన్న కోటరీ కారణంగానే తాను పార్టీ నుంచి బయటకు వచ్చేశానని ఇటీవల ప్రకటించిన విజయసాయిరెడ్డి.. శనివారం ఎక్స్ వేదికగా మరో

మిగతా 2

## ముస్లిం కాంట్రాక్టర్లకు 4 శాతం రిజర్వేషన్లు

**తేనెతుట్టెను కదిపిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య**



**బెంగళూరు :** ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సారథ్యంలో కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. ప్రభుత్వ టెండర్లలో ముస్లిం కాంట్రాక్టర్లకు నాలుగు శాతం రిజర్వేషన్లను కల్పించబోతోంది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఆ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ చర్య పట్ల భారతీయ జనతా పార్టీ భగ్గుమంటోంది. ఆందోళన వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వ టెండర్ల ప్రక్రియలో రిజర్వేషన్లను కల్పించడానికి ప్రస్తుతం అమలులో ఉన్న కర్ణాటక పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ (కేటీపీపీ) చట్టాన్ని సవరించాల్సి ఉంది. దీనికీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే కేటీపీపీ సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్లు చెబుతున్నారు. సోమవారం నాటి సమావేశం సందర్భంగా ఈ సవరణల బిల్లు అసెంబ్లీ సమక్షానికి రావొచ్చు. ఈ నెల 7వ తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్ సందర్భంగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ విషయాన్ని ధృవీకరించారు కూడా. ప్రభుత్వ కాంట్రాక్ట్ పనుల్లో ముస్లి

మిగతా 2

## నేను యూటర్న్ తీసుకోలేదు!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** త్రిభాష విధానంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. ఒక భాషను బలవంతంగా రుద్దడం లేదా ఒక భాషను వ్యతిరేకించడం సరికాదని అన్నారు. భారతదేశ జాతీయ, సాంస్కృతిక ఏకీకరణ లక్ష్యాన్ని సాధించడంలో ఈ రెండు అంశాలు దోహదపడవంటూ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తాను ఎప్పుడూ హిందీని ఒక భాషగా వ్యతిరేకించలేదని, దాన్ని తప్పనిసరి చేయడాన్ని మాత్రమే వ్యతిరేకించినట్లు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఎన్ఈపీ 2020 స్వయంగా హిందీని అమలు చేయలేదన్నారు. హిందీ భాష అమలు విషయంలో తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం తప్ప మరొకటి కాదన్నారు. ఎన్ఈపీ 2020 ప్రకారం విద్యార్థులు విదేశీ భాషతోపాటు ఏవైనా రెండు భారతీయ భాషలు(మాతృ భాషతోపాటుగా) నేర్చుకునే వెసులుబాటు ఉంటుంది. హిందీ వద్దనుకుంటే వారి మాతృభాషతోపాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ

మిగతా 2

## వాళ్ళను బట్టలు, గుడ్డలు ఊడతీసి కొడతా

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** యూట్యూబ్, సోషల్ మీడియాలో పోస్టులపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శివాలెత్తారు. తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయారు. ఎవరు పడితే వారు ఐడెంటిటీ లేకుండా ట్యూబ్ అని పెట్టి తిడుతుంటే ఊరుకోమంటూ హెచ్చరికలు జారీ చేశారు. సోషల్ మీడ్డియాలో జరుగుతున్న విష ప్రచారంను అడ్డుకొని తీరుతామంటూ స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన ఇద్దరు జర్నలిస్టుల అరెస్ట్ లు.. దానికి కారణాలను పరోక్షంగా ప్రస్తావించారు. జర్నలిస్టులు అంటే ఎవరు? ఎవరు నాన్ జర్నలిస్టులు అన్నదానిపై జర్నలిస్టు సంఘాలు తనకు క్లారిటీ ఇవ్వాలంటూ అసెంబ్లీ

మిగతా 2

## జనకేతనంపై వైసీపీ సంచలన వ్యాఖ్యలు

**లైఫ్ లో జనసేనకు 40 శాతం ఓటు షేర్ వస్తుందా : వైసీపీ శ్రేణులు !**



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** జనసేన పొత్తుల ఎత్తులతో గెలిచింది. నిజమే రాజకీయాల్లో ఇవన్నీ కూడా ముఖ్యమే. ఎలా గెలిచేమ న్నది కాదు. గెలుపే అన్ని విషయాలూ మాట్లాడుతుంది. అంతవరకూ ఓకే అనుకున్నా జనసేన 11 ఏళ్ళ రాజకీయ ప్రస్థానంలో ఈ రోజుకీ కూడా మొత్తం ఏపీలోని 175 సీట్లకు పోటీ చేయలేదని ఒంటరిగా బరిలోకి దిగలేదని వైసీపీ శ్రేణులు గుర్తు చేస్తున్నాయి. ఇక

మిగతా 2

## వివేకా కేసులో సునీత అనూహ్య ప్రతిపాదన !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైఎస్ వివేకానందరెడ్డి 6వ వర్ధంతి ఈ రోజు. తన తండ్రికి కుమార్తె సునీత నివాళులర్పించారు. తన తండ్రి హత్య గురించి ప్రస్తావిస్తూ ఉద్వేగానికి లోనయ్యారు. న్యాయం కోసం ఆరు సంవత్సరాలుగా పోరాడుతున్నట్లు తెలిపారు. హత్య కేసులో ఒక్కరు తప్ప మిగిలిన అందరూ బయట యధేచ్ఛగా తిరుగుతున్నారని వాపోయారు. ఈ కేసులో తమ కుటుంబానికే ఎక్కువ శిక్ష పడుతున్న ట్లు అనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇదే సమయంలో సునీత అనూహ్య ప్రతిపాదన తెర మీదకు తీసుకొచ్చారు.

**వివేకా వర్ధంతి వేళ :** వైఎస్ వివేకా వర్దంత వేళ పులివెందుల లోని సమాధుల తోటలో తండ్రి సమాధికి పూలమాల వేసి సునీత, కుటుంబ సభ్యులు నిబవాళులర్పించారు. తన తండ్రి హత్య

మిగతా 2

## కాన్షీరాం బహుజనుల రాజ్యాధికార చిహ్నం



3

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



3

# ఎడిటర్ వాయిస్

## అవినీతికి జై

సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ)-అదానీతో గత వైసిపి ప్రభుత్వం కుదుర్చుకున్న పవర్ సప్లయి అగ్రిమెంట్‌ను కొనసాగించేందుకే టిడిపి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఒప్పందంపై ఇంత కాలం దోబూచులాడగా గురువారం ఇంధనరంగంపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా స్వయాన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ఒప్పందానికి జైకొట్టడంతో జగన్ ప్రభుత్వ అవినీతికి మద్దతిచ్చినట్లయింది. సెకీ ద్వారా అదానీ సంస్థల నుంచి 7 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని గత వైసిపి ప్రభుత్వం కుదుర్చుకోగా, అందుకోసం అదానీ అప్పటి రాష్ట్ర ప్రభుత్వంలోని ముఖ్య వ్యక్తులకు రూ.1,750 కోట్ల లంచం ఇచ్చారని అమెరికా కోర్టుల్లో ఆధారాలతో సహా విచారణ జరుగుతోంది. సెకీ ఒప్పందం వలన రాష్ట్ర ప్రజలపై ఛార్జీల రూపంలో రూ.1.10 లక్షల కోట్ల అదనపు భారం పడుతుంది. ఆ అగ్రిమెంట్ రాష్ట్రానికి, ఇంధన రంగానికి దెబ్బ. అమెరికాలో కేసుల విషయం బయటికి వచ్చిన మరుక్షణం ఒప్పందం కొనసాగింపుపై చర్చ మొదలైంది. జగన్ అవినీతిని తూలనాడుతూ వచ్చిన టిడిపి కూటమి, సదరు అవినీతి అగ్రిమెంట్ రద్దుపై మాత్రం నాన్చుతూ వచ్చింది. ఇప్పుడు ముఖ్యమంత్రి స్పష్టత ఇచ్చారు. ఒకసారి సంతకాలు పెట్టాక వెనక్కి రావడం కుదరదు, అలా వస్తే పెనాల్టీలు చెల్లించాలి, విశ్వసనీయత దెబ్బతింటుంది అని చంద్రబాబు చెప్పినవి సాకులు మాత్రమే. శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి దేశాలు అదానీతో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేసుకోగా ఇక్కడే కుదరదనడం వాస్తవ విరుద్ధం. రద్దు చేసుకోడానికి అవకాశం ఉందని కేంద్ర మాజీ ఇంధన కార్యదర్శితో సహా నిపుణులు అగ్రిమెంట్‌లోని క్లాజులను ఉటంకిస్తున్నా ఆ సూచనలను కావాలనే విస్మరించారని అర్థమవుతుంది. నాడు వైసిపి ప్రభుత్వం సెకీ-అదానీతో చేసుకున్న ఒప్పందం వెనుక కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఒత్తిడి ఉందన్నది బహిరంగ రహస్యం. అదానీపై ఎన్ని ఆర్థిక ఆరోపణలొచ్చినా మోడీ ప్రభుత్వం చిన్నపాటి విచారణ సైతం లేకుండా వెనకేసుకొచ్చింది. అంతర్జాతీయంగా అదానీపై లంచాల ఆరోపణల కేసు బయట పడినా మోడీ, ఆయన ప్రభుత్వం ఒక్క మాట మాట్లాడలేదంటే అదానీ-బిజెపి మధ్య బంధాన్ని అంచనా వేయొచ్చు. అందుకే సెకీ-అదానీతో జగన్ చేసుకున్న అవినీతికర ఒప్పందాన్ని బిజెపి ఒత్తిడితో కూటమి సర్కారు కొనసాగిస్తోందని తెలుస్తుంది. సెకీ ఒప్పందంపై ప్రతిపక్షంలో ఉండగా పయ్యావుల కేశవ్ హైకోర్టులో కేసు వేశారు. ప్రస్తుతం ఆయన ఆర్థిక మంత్రి. ప్రభుత్వం ఒప్పందాన్ని కొనసాగించేపక్షంలో పిటిషనర్‌గా ఉన్న పయ్యావుల ఏం చేస్తారు? కేసును ఉపసంహరించుకుంటారా లేదంటే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా అగ్రిమెంట్ రద్దు కోరతారా? వైసిపి అవినీతిని సహించబోమని ప్రతి రోజూ చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ రంకెలు వేస్తారు. వైసిపి అవినీతిని కూకటివేళ్లతో పెకిలిస్తామని లోకేష్ ఘీంకరిస్తారు. తీరా అవినీతికర సెకీ-అదానీ ఒప్పందం విషయంలో జగన్ అవినీతిని రక్షిస్తారు. అదానీకి మేలు చేసే విషయంలో బిజెపి, టిడిపి, జనసేన, వైసిపిలది ఒకటే దారి.

విద్యుత్ ఒప్పందాల్లో అదానీ అవినీతిపై అంతర్జాతీయంగా చర్చ సాగుతున్న సమయంలోనే ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించి కొత్తగా ఆ దేశానికి అధ్యక్షునిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్‌ను ఆలింగనం చేసుకున్నారు. లంచాల కేసులో అడ్డంగా దొరికి అమెరికాలో విచారణ ఎదుర్కొంటున్న అదానీని ఎలాగోలా బయట పడేయడానికి ట్రంప్‌తో మోడీ రహస్య ఒప్పందం చేసుకున్నారంటూ లోకం కోడై కూసింది. ఈ ప్రచారంపై అటు కేంద్ర ప్రభుత్వం కానీ ఇటు ప్రధాని కార్యాలయం కానీ వివరణ ఇవ్వకుండా గమ్మునుంది. ఈ వ్యూహాత్మక మౌనాన్నిబట్టి తెర వెనుక ఏదో జరిగిందని శంకించాల్సి వస్తుంది. మరోవైపు జగన్ అవినీతిని వెలికి తీస్తామన్న చంద్రబాబు అమెరికాలో అదానీ కేసుకు సంబంధించిన పత్రాలను సేకరించి నిరూపించే విషయంలో, అందుకోసం కేంద్రంతో సంప్రదించడంలో వెనకడుగు వేయడానికి బిజెపి-అదాని మధ్య సంబంధమే కారణం.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## లొంగిపోతే బతికి ఉంటారు

అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచన మేరకు ఓ విషయాన్ని పుతిన్ స్పష్టంగా చెప్పారు. ఉక్రేనియన్లు లొంగిపోయి ఆయుధాలు వదిలేస్తే వారి ప్రాణాలకు గ్యారెంటీ ఇవ్వబడుతుందని రష్యా అధ్యక్షుడు అన్నారు. అమెరికా అధ్యక్షుడి పిలుపును సమర్థవంతంగా అమలు చేయడానికి, ఉక్రెయిన్ సైనిక-రాజకీయ నాయకత్వం తమ దళాలను ఆయుధాలను విడిచిపెట్టి లొంగిపోవాలని ఆదేశించాలని పుతిన్ అన్నారు.

## నాయకుడొచ్చాడన్న నమ్మకం బలపడింది

భాగంగా... పదకొండేళ్ల జనసేన ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న కష్టాలను, పార్టీని నిలబెట్టిన విధానాన్ని వివరించారు. ప్రధానంగా... సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన లేకుండానే పార్టీ పెట్టేస్తామా? అని మొదలుపెట్టిన పవన్... పార్టీ పెట్టాలంటే తండ్రి ముఖ్యమంత్రి అయ్యుండాలా? బాబాయ్ ని చంపించి ఉండాలా? దశాబ్దంపాటు ఒంటరిగా పార్టీని మోయాలంటే ఎన్ని తిట్లు, ఎన్ని అవమానాలు భరించాలి? ఎంత జ్వలించాలి? అంటూ ప్రశ్నించిన విధానం హైలైట్ గా నిలిచిందని అంటున్నారు! ఈ స్థాయిలో పిఠాపురంలో జరిగిన పార్టీ 12వ ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగం సాగింది. తనదైన ఆవేశంతో, తనదైన శైలి పద ప్రయోగాలతో జనసేన కార్యకర్తలను ఉత్సాహ పరుస్తూ, ఆలోచింప చేస్తూ జనసేన అధినేత ప్రసంగం ఆద్యాంతం ఆసక్తిగా మారింది. ఈ సమయంలో పవన్ ప్రసంగానికి జనసైనికులే కాదు తాను ఫిదా అయ్యానంటూ చిరు స్పందించారు. అవును... పిఠాపురం వేదికగా ఆద్యాంతం అత్యంత ఆసక్తిగా, రసవత్తరంగా సాగిన పవన్ కల్యాణ్ ప్రసంగంపై మెగాస్టార్, మాజీ కేంద్రమంత్రి, పవన్ కల్యాణ్ పెద్ద అన్నయ్య చిరంజీవి స్పందించారు. సభకు వచ్చిన అశేష జనసంద్రం లాగానే పవన్ కల్యాణ్ స్పీచ్ కు తాను కూడా మంత్రముగ్దుడినయ్యానని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

## కమనీయం.. శ్రీనివాసుడి కల్యాణం

కల్యాణ వేదిక వద్దకు పట్టువస్త్రాలు తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో శ్రీనివాస కల్యాణం నిర్వహించారు. పెద్ద జీయర్ స్వామి, చిన జీయర్ స్వామి, అహోబిల మఠాధిపతి రామానుజ జీయర్ స్వామి, శివస్వామి తదితరులు హాజరయ్యారు. పెద్ద జీయర్ స్వామి ముఖ్యమంత్రిని ఆశీర్వదించారు.

శోభాయమానంగా వేదిక

శ్రీవారి కల్యాణ వేదిక విద్యుత్ దీపాలంకరణలతో శోభాయమానంగా విరాజిల్లింది. ఆలయ ప్రాంగణం చుట్టూ ఏర్పాటుచేసిన దేవతామూర్తుల విద్యుత్ దీపాల కటౌట్లు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎస్వీబీసీ ప్రసారాలు, ఆలయంలో జరిగే కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారాలను భక్తులు తిలకించేందుకు వీలుగా 18 పెద్ద ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. 4 టన్నుల సంప్రదాయ పుష్పాలు, 30వేల కట్ ఫ్లవర్స్, వివిధ రకాల ఫలాలతో చేసిన అలంకరణలు చూసి వచ్చినవారంతా ముగ్ధులయ్యారు. చెన్నైకి చెందిన నిత్యశ్రీ మహదేవన్, ప్రియా సోదరిమణులు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలతో భక్తులు తన్మయత్వం చెందారు. గ్యాలరీల్లో వేచి ఉన్న వేలాది మంది భక్తులకు తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు అందించారు. అదేవిధంగా శ్రీవారి లడ్డు, పసుపు, కుంకుమ ప్యాకెట్, పసుపు దారం, కంకణాలు, శ్రీవారి పుస్తకం, ప్రసాదం, కల్యాణోత్సవం అక్షింతలు కలిపి ఉన్న బ్యాగ్‌లను దాదాపు 1,500 మంది శ్రీవారి సేవకులు పంపిణీ చేశారు. తిరుమల శ్రీవారి ఆలయం నుంచి తీసుకువచ్చిన 50 వేల చిన్న లడ్డూలను భక్తులకు అందించారు. టీటీడీ అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో అమరావతి అక్షయ రవ్వకేసరి, 40వేల స్వీటు ప్యాకెట్లను పంపిణీ చేసింది. కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, టీటీడీ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శవం దగ్గర పుట్టిన పార్టీ వైసీపీ

శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. 'వైసీపీ రాక్షస మూకల దాడిలో గాయపడి మృతిచెందిన చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం కృష్ణాపురానికి చెందిన టీడీపీ కార్యకర్త రామకృష్ణకు కన్నీటి నివాళులు అర్పిస్తున్నాను. ఈ దాడిలో గాయపడిన రామకృష్ణ కొడుకు సురేశ్‌కు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాను. ఒక శవం దగ్గర పుట్టి, మరో మృతదేహంతో అధికారంలోకి వచ్చిన వైసీపీ, జగన్మోహన్ రెడ్డిని జనం ఛీకొట్టారు. అయినా హత్యా రాజకీయాలు మానడం లేదు. నిందితులను చట్ట ప్రకారం శిక్షిస్తాం వైసీపీ రక్త చరిత్రకు టీడీపీ సైనికుడిని కోల్పోవడం చాలా బాధాకరం.వారి కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం' అని లోకేశ్ పేర్కొన్నారు. రామకృష్ణ హత్యను టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. వైసీపీని ప్రజలు తిరస్కరించినా ఆ పార్టీ నేతలకు బుద్ధి రాలేదన్నారు.

## కోటరీ.. కోటా మిగలదు

ఆసక్తికర ట్వీట్ చేశారు. కోటరీపై జగన్ ఆధారపడితే.. చివరకు ఆ కోటరీ వదలదు. కోట కూడా మిగలదు.. అంటూ హితోక్తులతో కూడిన హెచ్చరిక చేశారు. 'పూర్వకాలంలో మహారాజులు కోటల్లో ఉండేవారు. కోటలో ఉన్న రాజుగారి చుట్టూ కోటరీ ఉండేది. ప్రజలు ఎన్నికష్టాలు పడుతున్నా, రాజ్యం ఎలా ఉన్నా.. ఆహా రాజా.. ఓహో మహారాజా! అంటూ పొగడ్తలతో రాజు కళ్లకు గంతలు కట్టి, కోటరీ తన ఆటలు సాగించుకునేది. దీనితో రాజూ పోయేవాడు. రాజ్యం కూడా పోయేది. మహారాజు తెలివైనవాడు అయితే.. మారువేషంలో ప్రజల్లోకి వచ్చి, ఏం జరుగుతుందో తనకు తానుగా తెలుసుకునేవాడు. కోటరీ మీద వేటువేసి, రాజ్యాన్ని కాపాడుకునేవాడు. కోటలో రాజుగారు బాగుండాలంటే సామాన్య ప్రజల్లోకి రావాలి. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. లేదంటే కోటరీ వదలదు. కోట కూడా మిగలదు. ప్రజాస్వామ్యంలోనైనా జరిగేది ఇదే!' అని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు.

## మోదీ కళ్లకు ట్రంప్ 'గంతలు'

ట్రంప్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు అంతూపంతూ లేదు. తాజాగా మళ్లీ అలాంటి మాటలే మాట్లాడారాయన. ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. గత అధ్యక్షుడు బైడెన్ కంటే ట్రంప్ తోనే ఎక్కువ సంబంధాలున్న మోదీ.. 2020 ఎన్నికల సందర్భంగా ట్రంప్ కోసం ప్రచారం చేశారు. కానీ, ఆయన ఓటమి పాలయ్యారు. ట్రంప్ రెండోసారి గెలిచి అధ్యక్షుడైన నెలలోపే మోదీ అమెరికాలో పర్యటించారు. ఈ క్రమంలో తనను కలిసేందుకు రాజధాని వాషింగ్టన్ కు వచ్చిన మోదీ, ఇతర ప్రపంచ నేతలకు టెంట్లు, గ్రాఫిటీ (రాతలు), రోడ్లపై గుంతలు కనిపించకూడదని ట్రంప్ నిర్ణయించారట. అందుకోసం వాషింగ్టన్ డీసీని సుందరంగా తీర్చిదిద్దారట. పరిశుభ్రంగా ఉంచడంతో పాటు క్రైం రేట్ అదుపులో ఉండేలా చర్యలు తీసుకున్నారట. పేదలు (హోం లెస్ పీపుల్) వేసుకున్న గుడారాలను తొలగించారట. మొత్తమ్మీద ప్రపంచం చర్చించుకునే స్థాయి రాజధాని తమ లక్ష్యమని ట్రంప్ చెప్పడం గమనార్హం.

## ప్రశాంత్ కిశోర్ పుంజుకున్నారా

కొత్త పార్టీగా ఉన్న ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పార్టీ పుంజుకుంటోబంది అని తెలుస్తోంది. ప్రశాంత్ కిశోర్ పార్టీకి ఏకంగా ఆరేడు శాతం ఓట్ షేర్ దక్కుతుందని ఈ సర్వే తేల్చింది. అయితే సీట్లు మాత్రం ఏవీ రావని ఈ సర్వే చెప్పడం విశేషం. ఇక ప్రశాంత్ కిశోర్ పార్టీ పోటీ వల్ల ఎవరికి నష్టం అంటే ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఓట్లనే ఆయన లాగుతున్నారని అంటున్నారు. అదే సమయంలో బీజేపీకి పడాల్సిన కొన్ని అగ్ర కుల ఓట్లను కూడా ప్రశాంత్ కిశోర్ లాగుతున్నారని అంటున్నారు. ఈ సర్వే ప్రకారం చూస్తే విపక్ష ఆర్జేడీ నాయకత్వంలోని ఇండియా కూటమికి చాన్స్ ఉందని అంటున్నారు. అయితే పొత్తు పేరుతో కాంగ్రెస్ కి ఎక్కువ సీట్లు ఇవ్వకుండా ఆర్జేడీ తాను అధిక సీట్లు తీసుకుని పోటీకి దిగితే మాత్రం ఆర్జేడీ కూటమి అధికారంలోకి రావడం పక్కా అని అంటున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ కి ఎక్కువ సీట్లు ఇస్తే కనుక ఆ సీట్లలో కాంగ్రెస్ ఓటమి పాలు అవుతుందని దాని వల్ల ఎన్డీయే కూటమికే లాభం అని అంటున్నారు. ఇక పీకే అలియాస్ ప్రశాంత్ కిశోర్ విషయం తీసుకుంటే ఆయన ఎన్నికల వ్యూహకర్తగా పనిచేసిన చోట చాలా పార్టీలను గెలిపించారు. ఎందరో సీఎంలు అయ్యారు. అలా అందరికీ గెలిపించిన పీకే తాను మాత్రం ఎమ్మెల్యేగా కూడా గెలవరా అంటే ఈ సర్వే ఫలితాలు చూస్తే అలాగే ఉన్నాయని అంటున్నారు. పీకే టీం అంటేనే గెలుపు గుర్రం అని చెబుతారు. అనేక రాష్ట్రాలలో పీకే టీం గ్రాస్ రూట్ లెవెల్ నుంచి పనిచేసి అనేక పార్టీలను గెలుపించింది. కానీ అదే పీకే టీం సొంత రాష్ట్రం బీహార్ లో మాత్రం గెలుపునకు దూరంగా ఉండిపోతోంది అని అంటున్నారు. దీని వెనక మతలబు ఏమిటో తెలియదు కానీ పీకే అంటే ఓన్లీ పొలిటికల్ స్ట్రాటజిస్ట్ అనే అంటున్నారు. ఆయన పాలిటిక్స్ లో మాత్రం లీడర్ గా ఎస్టాబ్లిష్ అవుతారా అంటే ఈ సర్వేని బట్టి చూస్తే డౌటే అంటున్నారు.

## ముస్లిం కాంట్రాక్టర్లకు 4 శాతం రిజర్వేషన్లు

కాంట్రాక్టర్లకు నాలుగు రిజర్వేషన్ అమలు చేస్తామని, కేటగిరీ-2 బీ కింద వీటిని అమలు చేస్తామని ప్రకటించారు. దాన్ని కార్యాచరణలోకి తీసుకొచ్చారు. ఈ బిల్లును శాసన సభ యధాతథంగా ఆమోదిస్తే- ప్రభుత్వ శాఖలు, విభాగాలు, బృహత్ బెంగళూరు మహానగర పాలికె సహా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, ఇతర స్థానిక సంస్థల ద్వారా కోటి రూపాయల వరకు నిర్వహించే పనులు, వస్తువుల కొనుగోళ్లు, ఇతర పబ్లిక్ వర్క్సులల్లో ముస్లిం కాంట్రాక్టర్లకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలవుతుంది. ప్రస్తుతం ఇందులో ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు రిజర్వేషన్ అమలులో ఉంటోంది. కేటగిరీ-1, కేటగిరీ-2 ఏ కింద ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లు కొనసాగుతున్నారు. దీనికి అదనంగా కేటగిరీ- 2 బీలో ముస్లిం కాంట్రాక్టర్లకు రిజర్వేషన్లును కల్పించడానికి సిద్ధరామయ్య సర్కార్ రంగం సిద్ధం చేసినట్టయింది. ఈ-ఖాతా కోసం ఎదురుచూస్తోన్న వారికి కూడా ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పంచాయతీ రాజ్ చట్ట సవరణ ఆమోదం పొందిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ-ఖాతా అమలు చేయడానికి కేబినెట్ అంగీకారం తెలియజేసింది. ప్రస్తుతం బెంగళూరు వంటి కొన్ని నగరాల్లో మాత్రమే ఇది అమలులో ఉంది.

## నేను యూటర్న్ తీసుకోలేదు!

ఇలా ఏదైనా ఇతర భారతీయ భాషను ఎంచుకోవచ్చని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎంపిక చేసుకునే సాధికారతను కల్పించడం ద్వారా జాతీయ ఐక్యతను ప్రోత్సహించడం, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని కాపాడం కోసమే బహుభాషా విధానాన్ని రూపొందించారన్నారు. దీన్ని రాజకీయ అజెండా కోసం తప్పుగా అర్థం చేసుకోకూడదని పవన్ కళ్యాణ్ హితవు పలికారు.

బహు భాషా విధానంపై పవన్ కళ్యాణ్ తన వైఖరిని మార్చుకున్నారని చెప్పడం పూర్తిగా అవగాహనా రాహిత్యమే అవుతుందని డీఎంకే నేతలకు కౌంటర్ ఇచ్చారు. ప్రతి భారతీయుడికి భాషా స్వేచ్ఛ, విద్యను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉండాలన్న విషయంలో జనసేన పార్టీ కట్టుబడి ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. శుక్రవారం జరిగిన జనసేన ఆవిర్భావ సభలో తమిళనాడులో హిందీని వ్యతిరేకిస్తూ అధికార డీఎంకేతోపాటు పలు పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డీఎంకే నేతలు స్పందిస్తూ.. గతంలో పవన్ కూడా హిందీని వ్యతికించారని ఇప్పుడు మాత్రం యూటర్న్ తీసుకున్నారంటూ డీఎంకే నేతలు సోషల్ మీడియా వేదికగా వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా పవన్ కళ్యాణ్ కూడా వారి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

## సంచలన వ్యాఖ్యలు

జనసేన ఓటు షేర్ ఎపుడూ ఆరేడు శాతం మించి లేదని కూడా అంటున్నారు. జనసేన ఆవిర్భావ సభ పెట్టి తమ పార్టీ గురించి చెప్పుకోకుండా 11 సీట్లు వైసీపీకి వచ్చాయంటూ విమర్శలు చేయడాన్ని వైసీపీ శ్రేణులు తప్పుపడుతున్నాయి. వైసీపీకి ఈ రోజుకీ 40 శాతం ఓటు షేర్ ఉందన్న విషయం గమనించాలని గుర్తు చేస్తున్నాయి. ఈ ఓటు షేర్ జనసేనకు తన రాజకీయ జీవిత కాలంలో ఎపుడైనా దక్కుతుందా అని కూడా ప్రశ్నిస్తున్నాయి. జనసేన మీటింగ్ కాదు కానీ వాట్సప్ గ్రూపులలో వైసీపీ శ్రేణులు పవన్ ని జనసేనను గట్టిగానే టార్గెట్ చేస్తున్నాయి. జనసేన 11 ఏళ్ళ ప్రస్థానాన్ని తమదైన శైలిలో విమర్శిస్తున్నాయి. క్యాడర్ లీడర్ లేరని 2014 ఎన్నికల్లో జనసేన పోటీ చేయలేదని గుర్తు చేస్తున్నాయి. ఇక 2019 ఎన్నికల్లో బీఎస్పీ వామపక్షాలతో కలసి పోటీ చేసినా 134 సీట్లకు మించి అభ్యర్థులను పెట్టలేకపోయారని వైసీపీ శ్రేణులు చెబుతున్నాయి. ఇక అందులోనూ గెలిచింది కేవలం ఒకే ఒక్క సీటు అని పేర్కొన్నాయి. పవన్ అయితే పోటీ చేసిన రెండు సీట్లలో ఓటమి పాలు అయిన చేదు నిజాన్ని కూడా గుర్తుకు తెచ్చి కెలుకుతున్నాయి. ఈ ఎన్నికల్లో జనసేనకు వచ్చింది ఆరు శాతం ఓటు షేర్ మాత్రమే అని సెటైర్లు వేస్తున్నాయి. ఇక్స్ 2024 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేక టీడీపీ బీజేపీతో పొత్తు కట్టిన జనసేన వైసీపీని విమర్శించడమేంటని ప్రశ్నిస్తున్నాయి. అదే వైసీపీ విషయం తీసుకుంటే 2014 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తే 40 శాతం ఓటు షేరింగ్తో పాటు 67 సీట్లు దక్కాయని గుర్తు చేస్తున్నాయి. అలాగే 2019 ఎన్నికల్లో చూస్తే కనుక 50 శాతం ఓటు షేర్ 151 సీట్లు వైసీపీకి ఒంటరిగానే వచ్చిన సంగతిని గుర్తు చేస్తున్నాయి. ఇక 2024 ఎన్నికల్లో సీట్ల పరంగా 11 మాత్రమే దక్కినా ఓటు షేర్ 40 శాతం వచ్చిన సంగతిని మరచిపోతున్నారా అని వైసీపీ శ్రేణులు జనసేనను గట్టిగానే తగులుకుంటున్నాయి. ఇలా మూడు ఎన్నికలు చూస్తే ఎక్కడా 40 శాతం ఓటు షేర్ అయితే వైసీపీకి తగ్గలేదు అది కూడా ఒంటరిగానే జగన్ బరిలోకి దిగి సవాల్ చేసి తన సత్తా చూపారని అంటున్నాయి. మరి జనసేన ఇదే 40 శాతం ఓటు షేర్ సాధించడానికి ఎంత కాలం పడుతుందో పవన్ కళ్యాణ్ చెప్పాలని వైసీపీ శ్రేణులు నిలదీస్తున్నాయి. ఏకంగా జీవిత కాలమంతా చూసినా జనసేనకు 40 శాతం ఓటు షేర్ వస్తుందా అని పవన్ నే ప్రశ్నిస్తున్నాయి. అవన్నీ పక్కన పెడితే పవన్ జీవిత కాలంలో ఒంటరిగా పోటీ చేయాలన్న ఆలోచన కూడా కనీసంగా చేయగలరా అని సవాల్ చేస్తున్నాయి. మరో మూడు ఎన్నికల వరకూ కూటమిగానే ఉండాలని పవన్ పదే పదే అంటున్నారు అంటేనే ఒంటరిగా పోటీకి ఆ పార్టీకి ఇబ్బంది అన్నది అర్థం కావడం లేదా అని అంటున్నారు. పొత్తులతో గెలిచిన పార్టీలు కూడా వైసీపీని జగన్ ని విమర్శలు చేయడమేంటని అంటున్నాయి. ఏపీ రాజకీయాలో వైసీపీ ఈ రోజుకీ బలమైన పార్టీగా ఉందని ఆ పార్టీకి కొన్ని వర్గాలలో స్థిరమైన ఓటు బ్యాంక్ ఉందని అంటున్నారు. అంతే కాదు వైసీపీ సిద్ధాంత బలం కూడా గట్టిదని చెబుతున్నాయి. మొత్తం మీద చూస్తే జనసేన ఆవిర్భావ సభలో పవన్ సహా ఆ పార్టీ నుంచి మాట్లాడిన వారంతా వైసీపీని విమర్శిస్తే దానికి వైసీపీ శ్రేణులు గట్టిగానే సోషల్ మీడియాలో కౌంటర్ చేస్తున్నాయి. ఈ సోషల్ మీడియా సమరం ఎపుడు ఆగుతుందో చూడాల్సి ఉంది.

### మార్చురీలో డబ్బులు అడగకుండా

# తక్షణ చర్యలు

### రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశం



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు కృషి చేయాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. నెలలో రెండు సార్లు ఆసుపత్రి సందర్శనలో భాగంగా శనివారం ఆయన ఆసుపత్రికి వెళ్ళి అన్ని విభాగాలను పరిశీలించారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయని పలువురు రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య విద్యార్థుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఆసుపత్రికి ఓపీ సేవలకు వచ్చేవారికి ఆలస్యం లేకుండా త్వరితగతిన వైద్య పరీక్షలు, చికిత్స జరగాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కోరారు. అప్పుడే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేవారికి నమ్మకం పెరుగుతుందని అన్నారు. ఆసుపత్రిలో స్కానింగ్, ఎక్స్-రే సక్రమంగా పని చేసేలా ఎప్పటికప్పుడు చూసుకోవాలని ఆదేశించారు. మార్చురీ వద్ద కొందరు అసిస్టెంట్లు మృతుల కుటుంబాలను డబ్బు కోసం డిమాండ్ చేస్తున్న విషయం తన దృష్టికి రావడంతో దీనిపై ప్రత్యేక అధికారికి ఫోన్ చేసి అక్కడ వైద్యులకు సహాయకులుగా ఉండే వారికి ఎప్పటికప్పుడు రొటేషన్ పద్ధతిలో డ్యూటీలు వేయాలని సూచించారు. దీంతో డబ్బు డిమాండ్ చేయడం జరగదని అభిప్రాయపడ్డారు. ఎవరైనా డబ్బు డిమాండ్ చేస్తే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆదేశించారు. ఆసుపత్రి సందర్శనలో ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు, ఆసుపత్రి సలహా కమిటీ సభ్యులు, ఆసుపత్రి అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అనూహ్య ప్రతిపాదన !

కేసు విచారణ గురించి సునీత కీలక వ్యాఖ్యలు చేసారు. తన తండ్రి మరణించి ఆరేళ్లు అవుతుందని చెప్పారు. న్యాయం కోసం ఆరు సంవత్స రాలుగా పోరాడుతున్నట్లు తెలిపారు. హత్య కేసులో ఒక్కరు తప్ప మిగిలిన అందరూ బయట యధేచ్ఛగా తిరుగుతున్నారని వ్యాఖ్యానించారు. విచారణ జరగట్లేదు ట్రైల్స్ నడవట్లేదు న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. హత్య గురించి ఎంత పోరాడినా న్యాయం జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**సీబీఐ విచారణలో :** తన తండ్రి విచారణ విషయంలో నిందితుల కంటే తమకు , తమ కుటుంబానికే ఎక్కువ శిక్ష పడుతున్నట్లు అనిపిస్తోందన్నారు. సీబీఐ వారు మళ్ళీ విచారణ ప్రారంభించాలని సునీత కీలక ప్రతిపాదన చేసారు. సాక్షులను, నిందితులను కాపాడే బాధ్యత స్టేట్ గవర్నమెంట్ తీసుకోవాలని కోరారు. సాక్షులపై ఒత్తిడి తీసుకొని వస్తున్నారన్నారు. సాక్షుల మరణాలపై కూడా తమకు అనుమానం ఉందన్నారు. న్యాయం జరిగేంత వరకు పోరాడుతూనే ఉంటానని సునీత రెడ్డి స్పష్టం చేశారు. 2019 ఎన్నికల సమయంలో మార్చి 15న పులివెందులలోని తన నివాసంలో వివేకా దారుణ హత్యకు గురయ్యారు. తొలుత గుండెపోటుగా చెప్పగా.. ఆ తరువాత హత్యగా వెలుగులోకి వచ్చింది. ఆ తరువాతి పరిణామాలతో ఈ హత్య రాజకీయంగా సంచలనంగా మారింది.

**సునీత డిమాండ్ తో :** ఈ కేసు సీబీఐ విచారణ చేస్తోంది. అనేక అంశాలు విచారణ సమయంలో వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో కడప ఎంపీ అవినాశ్ రెడ్డిని సైతం సీబీఐ విచారణ చేసింది. అవినాశ్ పైన సునీత పలు పిటీషన్లు దాఖలు చేసారు. వైఎస్ భాస్కర్‌రెడ్డితోపాటు వైసీపీ కీలక నేత దేవిరెడ్డి శంకర్‌రెడ్డి, వివేకా మాజీ డ్రైవర్ దస్తగిరి, ఎర్రగంగిరెడ్డి, సునీల్ యాదవ్, గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డి.. మొత్తం ఎనిమిది మందిపై సీబీఐ చార్జిషీట్ నమోదు చేసింది. అయితే దస్తగిరి మాత్రం అప్రూవర్‌గా మారిపోయారు. ఈ కేసులో సంబంధం ఉన్న పలువురు మరణించడం కూడా అను మానాలకు దారి తీసింది. సునీత మాత్రం హైకోర్టు, సుప్రీం కోర్టుల చుట్టూ తిరుగుతూ తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇప్పుడు సునీత ఈ కేసు సీబీఐ మళ్లీ విచారణ చేయాలనే డిమాండ్ కీలకంగా మారుతోంది.

## ఊడతీసి కొడతా

వేదికగా కోరారు. ఇక జర్నలిస్టులు కాని వారిని వదిలిపెట్టేది లేదంటూ హెచ్చరికలు జారీ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సుదీర్ఘంగా ప్రసంగించారు. రెండు గంటల 25 నిమిషాల పాటు సాగిన ఆయన ప్రసంగంలో, ముఖ్యంగా సోషల్ మీడియాలో వస్తున్న అసభ్యకరమైన పోస్టులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో కొందరు హద్దులు మీరి ప్రవర్తిస్తున్నారని, కుటుంబ సభ్యులు, మహిళల గురించి ఇష్టానుసారంగా పోస్టులు పెడుతున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ఉన్నందునే సహనం వహిస్తున్నానని, లేకపోతే ఒక్కరిని కూడా బయట తిరగనివ్వబోనని ఆయన హెచ్చరించారు. తన తల్లిపైన, చెల్లిపైన ఇలాంటి పోస్టులు పెడితే ఎవరూ ఊరుకోరని ఆయన ప్రశ్నించారు. ఇకపై హద్దులు దాటితే ఊరుకునేది లేదని, ఆడపిల్లల వీడియోలు తీసి పోస్ట్ చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ముసుగు వేసుకుని వస్తే వారి గుడ్డలు ఊడదీసి కొడతానని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ సంస్కృతి ఒక విష సంస్కృతి అని సీఎం అభివర్ణించారు. తనను తిట్టిన తిట్లను ఇతరులకు పెట్టి చూస్తే ఎలా ఉంటుందో ఆలోచించాలని అన్నారు. తాను ఓపికగా ఉన్నానని, లేకపోతే ఒక్కొక్కరు బయట తిరగలేరని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన పిల్లలకు ఈ విషయాలు చెప్పాలని సూచించారు. హద్దులు దాటితే సహించేది లేదని, ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోబోనని తేల్చి చెప్పారు. కోర్టుకు వెళ్తే బెయిల్ వస్తుందని అనుకుంటున్నారని, అవసరమైతే చట్టాన్ని కూడా సవరిస్తామని ఆయన అన్నారు. ఆడపిల్లల వీడియోలు తీసి పోస్ట్ చేయడం ఏమి బాగోలేదని ప్రశ్నించారు. ఇవన్నీ వింత పోకడలని విమర్శించారు. కేసీఆర్ తన పిల్లలకు బుద్ధి చెప్పాలని, ఇకపై ఇలాంటి పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యలు, తప్పులు ఉంటే చెప్పాలని, వాటిని సరిదిద్దుకుంటామని సీఎం అన్నారు. మీడియా సంఘాలు కూడా ఈ విషయంపై స్పందించాలని కోరారు. కుర్చీలో ఉన్నానని ఊరుకుంటారని అనుకుంటున్నారని, కానీ చట్ట పరిధిలోనే అన్ని చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. సోషల్ మీడియాపై చర్చ పెట్టాలని, విచ్చలవిడితనం ఆగాలని ఆయన కోరారు. పరిష్కారం చూపకపోతే సమాజం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టసభలో దీనిపై చట్టం చేద్దామని, ఇది తన ఒక్కరి ఆవేదన కాదని, అందరి ఆవేదన అని సీఎం అన్నారు. ఈ విషయంలో అందరూ సహకరించాలని, స్వీయ నియంత్రణతో పాటు రాజ్యాంగ నియంత్రణ కూడా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం మార్చి/16/2025

www.viswamvoice.com




## పరిసరాల పరిశుభ్రతే నిజమైన సమాజ సేవ



**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మన ఊరు భవిష్యత్తు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే నిజమైన సమాజసేవ అని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. సర్పంచ్ కుసుమ చంద్రకళ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ మన ఊరిని, మన పరిసరాలను కలుషితం కాకుండా స్వచ్ఛతగా ఉంచడం మార్పు మన అందరి చేతుల్లో ఉందన్నారు. ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో నిరంతరం శ్రమిస్తూ పరిశుభ్రత కోసం పాటుపడుతున్న పారిశుధ్య కార్మికులను సత్కరించడం అభినందనీయమని, వారి సేవలు అందరికీ ఆదర్శంగా మారాలన్నారు. ఎంపిడిఒ కెవి.ప్రసాద్ మాట్లాడుతూ ముంగండ హైస్కూల్ విద్యార్థులు 2కె రన్ నిర్వహించి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అంబటి భూలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాస్, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### - అల్లా అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి - మంత్రి సుభాష్

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** మతసామరస్యానికి,సమాజంలో సమాన భావం, శాంతి కోసం ఇఫ్తార్ విందులు దోహదపడతాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం రామచంద్రపురంలోని నావ జవాన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి మంత్రి సుభాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముస్లిం సోదరులను ఆత్మీయ ఆలింగనం చేసుకుంటూ వారి యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన ప్రార్థనలో రాష్ట్రం సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరుకుంటూ అల్లాను ప్రార్థించారు. ముస్లింలకు రంజాన్ పర్వదినాలు ఎంతో ప్రాముఖ్యమైనవని, ఉపవాస దీక్ష



అనేది కేవలం అల్లా అనుగ్రహం కోసమే కాదని, సమాజంలో సోదర భావం,ఐకమత్యం, దయాగుణం, ప్రేమ పెంపొందించేందుకు దోహదపడతాయని మంత్రి సుభాష్ అన్నారు. లోకశాంతి కోసం ముస్లిం సోదరులంతా అల్లాను ప్రార్థనలు చేయాలని కోరారు. మైనార్టీల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తగు ప్రాధాన్యత నిస్తోందని ఈ సందర్భంగా మంత్రి సుభాష్ అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు,మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రజలంతా కులమతాలకు, వర్గాలకు అతీతంగా కలిసిమెలిసి ఐక్యమత్యంతో మెలగాలని,తద్వారా మెరుగైన సమాజం రూపుదిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యంను ముస్లిం పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## 130 మంది ఎయిడ్స్ చిన్నారుల్లో 'హెూళీ కేళీ' ఆనందాన్ని నింపిన సంకల్పం సంస్థ

### - ఎయిడ్స్ చిన్నారులకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్స్ పంచిన "సంకల్పం"

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మృత్యువు వారికి తెలిసిన అత్యంత సన్నిహిత బంధువు.. వారి గాథలు కలత నిండిన కన్నీటి ధారలు.. కష్టాలూ... కన్నీళ్ళే వారికి వెన్నంటి ఉండే నేస్తాలు... అంతులేని ఆవేదనతో కొట్టుకుంటున్న చిన్న చిన్న గుండెలు అవి.. మోయలేని భారం మోస్తున్న పసి హృదయాలు ఇవి... పాపం వీరికి తెలియదు... తప్పటడగులు వేసింది తాము కాదని..! నిండా అనుభవించని ఈ పసి జీవితాలు ఎయిడ్స్‌కు నిండు నూరేళ్లు నిండిపోతున్నాయి... ఏదో నాడు ప్రతీ ఒక్కరికీ మరణం తప్పదని తెలుసు... ఐనా ఆ చిన్ని గుండెల్లో ఎక్కడో చిన్నపాటి ఆశ.. చిటికెడు ఆప్యాయత.. ఎక్కడైనా దొరక్కపోతుందా అని ! అకాలంగా మరణిస్తామని తెల్సి కూడా ఆశగా జీవిస్తున్న 130 మందికి పైగా (హెచ్.ఐ.వి) వ్యాధి పీడిత అభాగ్యుల వసివాడని పసి మనసులను గెలవడానికి... వారిని గెలిపించడానికి... వారికి చిటికెడంత ఆత్మీయతను పంచడానికి... బ్రతుకుపై ఆశను పాదుకొల్పడానికి... వాడిన పసి మోముల్లో చిరునవ్వులు పూయించడానికి... రంగుల హెూళీ నాడు.. వారి ముఖాల్లో నిజమైన సప్తవర్ణాల శోభిత సంతోషపు హరివిల్లును పూయించేందుకు.. సంకల్పం స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు వచ్చింది. ఈ రంగుల పండుగ హెూళీ శుక్రవారం సంకల్పం సంస్థ బృందం ఓ ధృఢ సంకల్పంతో సహృదయంతో కలిసి కట్టుగా వేసిన ఆ ఒక్క ముందడుగు ఆ 130 మంది చిన్నారులు జీవితాల్లో నిజమైన రంగుల వెలుగులను పంచింది... హెూళీని కాస్తా ఆనందకేళీని చేసింది. అందుకు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం సీతయ్యమ్మపేటలోని రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్.ఆర్. ఆస్పత్రి, రిఫరల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు ప్రాంగణాన్ని వేదికగా చేసుకుని సంకల్పం సంస్థ తన సంకల్పాన్ని నెరవేర్చుకున్నది. ఈ వేదికపైకి చుట్టు ప్రక్కల 11 మండలాల నుండి విచ్చేసిన 130 మంది హెచ్.ఐ.వి. సోకిన నిరుపేద చిన్నారులను సమావేశపరిచింది. ఈ రంగోళీ రోజున వారిని కలిసి.. మనసారా పలకరించి.. ఆటలు ఆడించి.. ధైర్యాన్ని పంచారు. ఎప్పటి లాగే, గత నాలుగు సంవత్సరాలు మాదిరిగానే ఈ ఐదో ఏడాది కూడా వారితో ఆడుతూ పాడుతూ.. మరిచిపోలేని అనుభూతులు పంచే అందమైన రోజుగా ఈ హెూళీ రోజున మనోధైర్యం పంచే దిశగా సంకల్పం రంగోళీ వేడుకను నిర్వహించారు. ఆ చిన్నారి మోముల్లో చిరునవ్వులు అద్ది.. వారి ఈ హెూళీ పండుగ రోజును మరింత రంగులమయం చేసారు. మానవత్వం ఇంకా బ్రతుకుందని సంకల్పం బృందం సభ్యులు నిరూపించారు. వారికి రోజంతా ఆద్యంతం ఆనందాన్ని పంచారు. మధ్యాహ్నం పూట రుచి, శుచికరమైన భోజనం సుష్టిగా పెట్టి సంతుష్టులను చేసారు. ఈ 130 మందికీ కూడా ఒక నెలకు సరిపడా న్యూట్రిషనల్ ఫుడ్ కిట్సును అందించి వారి ఇండ్లకు ఆనందంగా తిరిగి పంపించారు. ఈ చిన్నారులు వారి న్యూట్రీషనల్ కిట్లతో మరికొంత ఆనందాన్ని మూటగట్టుకుని సంతోషంగా వారి ఇండ్లకు చేరుకున్నారు. మన అవసరం, స్వార్ధం కోసం మనం గెలవడంలో కాదు.. ఎదుటి వారిని గెలిపించడంలోనే ఉంది అసలు మజా అంటోంది ఈ సంకల్పం సంస్థ. వారికి మనోధైర్యం పెంచే దిశగా.. వారి కోసం సంకల్పం సంస్థ వరుసగా ఐదేళ్లుగా ముందడుగు వేస్తూనే ఉంది.. అక్కున చేర్చు కుంటూనే ఉంది... ఆత్మీయతను పంచుతూనే ఉంది.. . ఈ కార్యక్రమానికి హాజరై సహకరించిన ప్రతీ ఒక్కరికీ సంకల్ప కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రభుత్వరంగ బ్యాంకుల్లో సిబ్బంది కొరత




**గండేపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సిబ్బంది కొరత వల్ల ఖాతాదారులకు పూర్తిస్థాయి సేవలందించలేకపోతున్నామని, ఎస్‌బిఐ ఎస్‌యుఎసి ప్రధాన కార్యదర్శి ఎల్.చంద్రశేఖర్ అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ తుని రీజియన్ కమిటీ సమావేశం శుక్రవారం గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామ శివారు పరిణయ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్‌బిఐ ఎస్‌యుఎసి, యునైటెడ్ ఫార్మ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ కన్వీనర్ ఎల్.చంద్రశేఖర్, యూనియన్ అమరావతి సర్కిల్ ప్రెసిడెంట్ ఆర్.నరేంద్ర కుమార్, వైస్ ప్రెసిడెంట్ పేరి శాస్త్రి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బి.పాపారావు, ఎజిఎస్ కె.శ్రీనివాసరావు, ఎజిఎస్ జెఎస్.చంద్రశేఖర్, తుని రీజియన్ అధ్యక్షులు ఎల్.విజయబాబు హాజరయ్యారు. ముందుగా ఆదిత్య ఆసుపత్రి నుంచి ర్యాలీగా ఫంక్షన్ హాలుకు తీసుకువచ్చారు. ఈ సమావేశంలో సభ్యుల సమస్యలు, ఇబ్బందులు బ్రాంచ్ లోకల్ సెక్రటరీల ద్వారా తెలుసుకున్నారు. ఈ నెల 24, 25 తేదీల్లో తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రెండు రోజులపాటు బ్యాంకులు బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ బంద్‌కు ఖాతాదారులు సహకరించాలని కోరారు. తుని రీజియన్ ఇన్‌ఛార్జిగా విధులు నిర్వహిస్తున్న క్రొవ్విడి శ్రీనివాసరావును రిటైర్‌మెంట్ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణంలోని రైతు బజార్‌లో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి అధికారి పి రవి సుభాష్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, అమలాపురం మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.రాజు, జిల్లా పౌర సరఫరాల అధికారి ఉదయ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నెలా మూడవ శనివారం ఈ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరుగుతుందని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త పొడి చెత్తను సేకరించి శుభ్రం చేయాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు



తీసుకోవాలని.అలాగే ప్రజలు కూడా ఈ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమలాపురం మున్సిపాలిటీ కౌన్సిలర్లు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 'సురుచి' ని సందర్శించిన ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ

**మండపేట (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్:** తమిళనాడు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ హెూదా కలిగిన, తమిళనాడు షిప్పింగ్ కార్పొరేషన్ చైర్మన్ టిఎన్ వెంకటేష్ శనివారం తాపేశ్వరం



సురుచి ఫుడ్స్‌ని సందర్శించారు. సురుచి పీఆర్వో వర్మ, జనరల్ మేనేజర్ శంకర్ లు ఆయనకు స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వర్మ ఆయనకు సురుచి ఘనతను వివరించారు. ఆయన ఎంతో ఆసక్తిగా కాజా గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్మ, శంకర్ ఆయనను గౌరవపూర్వకంగా శాలువాతో సత్కరించి సురుచి హనుమాన్ చిత్రపటాన్ని, బాహుబలి కాజాను, సురుచి మిఠాయిలను బహూకరించారు.

## కాన్షీరాం బహుజనుల రాజ్యాధికార చిహ్నాం

### - అంబేద్కర్ ఆశయాల వారసుడు కాన్షీరాం - శంఖవరంలో కాన్షీరాం 91వ జయంతి వేడుకలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బహుజన వాదం ఉద్యమ పితామహుడు, డియస్ 4, బాంసెప్, బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు మాన్యవర్ కాన్షీరాం బహుజనుల రాజ్యాధికార చిహ్నాం అని కాన్షీరాం ను వక్తలు కొనియాడారు. మాన్యవర్ కాన్షిరాం 91వ జయంతి వేడుకలను కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరంలోని అంబేద్కర్ నగర్ సామాజిక భవనంలో నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కాన్షీరాం చిత్ర పటానికి ప్రత్తిపాడు నియోజకవర్గం బిఎస్పీ అధ్యక్షులు గునపర్తి అపురూప్, ఉపాధ్యక్షుడు కొంగు రమేష్, ప్రధాన కార్యదర్శి బత్తిన తాతాజీ, శంఖవరం మండల అధ్యక్షుడు గునపర్తి రాఘవ, బ్యాక్ వార్డ్ మైనారిటీ కమ్యూనిటీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ముఖ్య నాయకులు కె.భీమాకర్, దడాల మహేష్, ఇనకోటి రాంబాబు తదితరులు పూల మాలలను వేసి ఘనంగా నివాళులను అర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి మాన్యవర్ కాన్షిరాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాన్షీరాం దివ్య స్మృతికి అంజలి ఘటించారు. ఆయన సామాజిక ఉద్యమాల స్ఫూర్తిని మననం చేసుకున్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ..., మనువాదపు మహమ్మారికి మంట పెట్టి, బహుజనవాదాన్ని గుండెల నిండా నింపి,



అంబేద్కరిజం అంటే ఏమిటో ఈ సమాజానికి తెలియచెప్పి, బాబా సాహెబ్ అంబేద్కర్ ఘనతను విశ్వ వ్యాప్తం చేసిన యుగ పురుషుడు మాన్యవర్ కాన్షిరాం అని ప్రస్తుతించారు. పెరియార్ ఇ రామస్వామి, మహాత్మా జ్యోతిరావ్ పూలే, సాహూ మహా రాజ్, నారాయణ గురుల చరితకు జీవం పోసిన ప్రాణదాత కాన్షీరాం అని గుర్తు చేశారు. బ్రాహ్మణులు వక్రీకరించిన భారత జాతి చరిత్రను తిరగ రాసి, మహెూన్నతమైన చరిత్రను మనకు అందించి, తిరుగులేని వ్యక్తిత్వానికి మారు పేరుగా నిలిచిన మహనీయుడు కాన్షీరాం ప్రశంసించారు. వ్యక్తిగత జీవితం, ఆస్తి, అంతస్తు, స్వార్థం, ద్వేషం, అసూయలకు అతీతుడుగా అవతరించిన కారణ జన్ముడని, బహుజనులకు ప్రేమ పంచడం, శిష్య గణానికి అధికారాన్ని అందించడం తప్ప మరేమీ ఆశించని అద్భుత మానసిక సౌందర్యం మాన్యవర్ కాన్షీరాం సొంతం అని కొనియాడారు. అగ్రకుల అధికార పీఠానికి పొగ బెట్టి, అంబేద్కరిజంతో అధిపత్య కులాలను గంగ వెర్రులెత్తించిన అపర చాణక్యుడు సాహెబ్ కాన్షీరామ్ అని అన్నారు. జ్ఞానానికి చిహ్నాం అంబేద్కర్ అయితే రాజ్యాధికారానికి చిహ్నాం కాన్షిరాం అని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆయన రాజకీయ లక్ష్య విధానంతో సోదరి మాయావతి నాయకత్వంలో బహుజనులకు రాజ్యాధికారం కోసం కృషి చేస్తామని వక్తలు హామీ ఇచ్చారు. కాన్షిరాం ఆశయ సాధనకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ బహుజన ప్రజలంతా కలిసి ముందుకు రావాలని పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఎస్పి నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



తణుకులో ఏపి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్

# చైర్మన్ అడ్డగింత

**తణుకు రూరల్ (పశ్చిమ గోదావరి), విశ్వం వాయిస్ న్యూస్:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తణుకు పర్యటన నేపథ్యంలో శనివారం ఉదయం 9 గంటలకు ఎస్ వి ఎం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు జిల్లా ఇన్చార్చి, రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పురపాలక పరిపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, తదితరులు ఘన స్వాగతం పలికారు.



## అందరి భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

**ఆలమూరు (కోనసీమ), విశ్వం వాయిస్ న్యూస్:** మనందరి భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రను పరిపూర్ణంగా సాధిద్దామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మండలంలోని చింతలూరులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో శనివారం ఆయన, ఆర్డీఓ పి.శ్రీకర్, డీఎస్పీ సుంకర మురళి మోహన్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. ప్రతిఒక్కరు బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నెలా మూడవ శనివారం ఈ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరుగుతుందన్నారు.







## జనసైనికుడు దుర్గాప్రసాద్ కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** శుక్రవారం పిఠాపురం చిత్రాడలో జరిగిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు అమలాపురం నియోజకవర్గం ఈదరపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు అడపా దుర్గా ప్రసాద్ తోటి జనసైనికులతో కలిసివెళ్ళారు. తిరుగు ప్రయాణంలో బస్సులో ఆయనకు గుండె నొప్పి రావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాదాన్ని తెలుసుకుని అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంతాపాన్ని తెలిపారు ఆ కుటుంబానికి అండగా నిలవాలని పవన్ కళ్యాణ్ సూచించడంతో వెంటనే పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ , ఆవిర్భావ సభ జిల్లా కో-ఆర్డినేటర్ బండారు శ్రీనివాస్ తో కలిసి దుర్గా ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి పార్టీ తరఫున 2 లక్షల అర్థిక సాయన్ని అందచేశారు. అదే సమయంలో రాజోలు నియోజకవర్గ శాసనసభ్యులు తన సంతాపాన్ని తెలియచేశారు. అలానే పార్టీ స్థానిక నాయకులు మరో 50 వేలను కూడా ఈ సందర్భంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కల్వకొలను తాతాజీ, మున్సిపల్ కౌన్సిలర్ యేడిద శ్రీను, లింగోలు పండు, ఆర్.డి.యస్.ప్రసాద్, నాగ మానస, ఉప సర్పంచ్ వాకపల్లి వేంకటేశ్వరరావు, చింతపల్లి చిన్న, నల్లా వెంకటేశ్వర రావు, తిక్కా సరస్వతి, గ్రామ జనసైనికులు, నాయకులు పాల్గొన్నారు.

## ఎఐఎస్ ఎఫ్,ఎస్ఎఫ్ఐ సేవలు అభినందనీయం

### - మాజీ వైస్ ఎంపిపి గెడ్డం తులసీ భాస్కర్



**రాజోలు నియోజకవర్గం, మల్కిపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** సమస్యల పరిష్కారం కోసం పోరాడడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్ కోసం ఎఐఎస్ ఎఫ్,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు చేస్తున్న సేవలు అభినందనీయం అని ఈ రోజు మలికిపురం ఎప్టిటీ హైస్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో తులసీ భాస్కర్ అన్నారు. 10వ తరతగతి విద్యార్థులకు పరీక్ష వ్రాయటానికి వీలుగా మలికిపురం హైస్కూల్,డే స్ప్రింగ్ స్కూల్లో 50 మంది విద్యార్థులకు అట్టలు,స్కేల్స్,పెన్నులు ఉచితంగా అందించారు. తాడిరవీంద్ర ఆర్థిక సహకారంతో వీటిని అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఐ రాష్ట్ర మాజీ నాశ్యకులు దేవ రాజేంద్రప్రసాద్, విద్యార్థి సంఘాల నాయకులు తాడి సహదేవ్, నక్కా సంజయ్, గోదశి సామ్యూల్, అధ్యాపకులు పిఎస్ఎన్ రాజు మరియు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## అమలాపురంలో ఘనంగా

# కాన్సిరాం జయంతి వేడుకలు




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ బిఎస్పి వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్సీరామ్ 91 జయంతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఘనంగా నిర్వహించారు, స్థానిక ఎర్ర వంతెన వద్ద గల బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం వద్ద కాన్సీరామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురుకు పంచిపెట్టారు. మాన్యశ్రీ కాన్షిరామ్ జయంతి సందర్భంగా చలివేంద్రం ఏర్పాటు చేసి 200మందికి మజ్జిగ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో పేద మధ్యతరగతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం పార్టీని స్థాపించి బహుజన రాజ్యాధికారం కోసం ఎంతో కృషిచేసి ఉత్తరప్రదేశ్లో బహుజన్ సమాజ్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి బహుజనులకు రాజ్యాధికారం ఏమిటో చూపించిన మహనీయుడు కాన్సిరాం ని ఆయన సేవలు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలు ఎప్పుడు గుర్తుంచుకొని రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి సీనియర్ నాయకులు జుత్తుకసత్యనారాయణ జిల్లా ఇంచార్జ్ కాశి భవాని, నియోజకవర్గ అధ్యక్షులు పిండెం శ్రీనివాస్, కార్యదర్శి జేడిఎస్ రాజు, బుడితి దయా మహేష్, వాకపల్లి హరీష్ పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిలోకె వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు చెట్టు బత్తుల తులసీరావ్, ప్రముఖ దళిత నాయకుడు ముత్తాబత్తుల శ్రీనివాసరావు సాపే రమేష్, బి ఎస్ ఐ నాయకులు, ఎస్ ఎస్ అర్ భూపతి, మట్ట వెంకట్రావు, పెనుమాల చిట్టిబాబు, అర్ టి సి యూనియన్ నాయకులు ఆర్ నారాయణరావు, బి సి నాయకుడు కండిపోయిన రాజు పాల్గొన్నారు

## అన్నవరంలో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలో శనివారం "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ దివస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి నెల 3వ తేదీన నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా అధ్యక్షతన గ్రామ పంచాయితీ వీధుల్లో "సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం – పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించండి " అనే థీమ్ తో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలుత పంచాయతీ, మండల వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ అంగన్వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులతో కలిసి స్థానిక రైతు భరోసా కేంద్రం 2, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ ప్రభుత్వ భవనాల సముదాయం ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞా పత్రాన్ని శంఖవరం, రౌతులపూడి మండలాల ఐసిడిఎస్ సిడిపీఓ. తేపర్తి దేవీరత్న పద్మావతి చదివి సభికులతో తిరిగి చెప్పించారు. అనంతరం గ్రామంలో "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ దివస్" ప్రచార ర్యాలీని, మానవహారం నిర్వహించారు. వివిధ దుకాణాల వద్దకు వెళ్ళి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం నిషేధించినందున దీనిని ఎవరూ వినియోగించ రాదని, ఒక వేళ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి వినియోగిస్తే మాత్రం వాటి వినియోగదారులకు ప్రభుత్వం జరిమానా విధిస్తుందని ప్రచార బృందం హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.ఎస్.శర్మ, పంచాయతీ కార్యదర్శి, ఇంచార్జ్ ఈవోపీఆర్డీ వాడ్రేవు చక్రవర్తి, సచివాలయం 2 కార్యదర్శి వెదురుపాక సత్యనారాయణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పెచ్చెట్టి హరిబాబుని సన్మానించిన బుల్లియ్య



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలం కే.పెదపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పెచ్చెట్టి హరిబాబుని పెళ్లిరోజుూ సందర్భంగా ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు వక్కలంక బుల్లియ్య హరిబాబుని పెళ్లిరోజు సందర్భంగా ఘనంగా సన్మానించారు ఘనంగా సన్మానించారు.

## జిల్లాపరిషత్ సమావేశంలో పాల్గొన్న కాకినాడ పొలిటికల్ సైన్స్ విద్యార్థులు




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ బడ్జెట్ మరియు సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కాకినాడ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం యంఎస్ఎన్ క్యాంపస్ పొలిటికల్ సైన్స్ విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల సమావేశం పనితీరు, చర్చిస్తున్న అంశాలు, సమస్యల పరిష్కారానికి సభ్యుల సూచనలు, అధికారుల సమాధానాలను తదితరమైన వాటిని అధ్యయనం చేసారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ విప్పరి వేణుగోపాల రావు, కలెక్టర్ షణ్మోహన్, జెడ్పీ ముఖ్య కార్య నిర్వహణాధికారి వివిఎస్ లక్ష్మణ రావు, యం.ఎల్.సిలు,జెడ్.పి.టి.సి లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. క్షేత్రస్థాయి అనుభవాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. ప్రశాంతిశ్రీ అన్నారు. ఈ సందర్భంగా పొలిటికల్ సైన్స్ విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.ఈ ఎడ్యుకేషన్ టూర్‌లో కోర్స్ కోఆర్డినేటర్ డా.కె.జోసఫ్ స్టీఫెన్, విభాగ సహాయ ఆచార్యులు డా.కె.హరిబాబు, డా.యం.గోపి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## శంఖవరం మండలంలో పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### - మండల విద్యాశాఖాధికారి వెంకటరమణ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 17 నుండి 31 వ తేదీ వరకు జరిగే పదో తరగతి వార్షిక పరీక్షలకు శంఖవరం మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాల్లోనూ తగు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం విద్యాశాఖాధికారి సూరిశెట్టి వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటనను విడుదల చేసారు. మండలంలోని శంఖవరం, కత్తిపూడిలోని జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, శంఖవరంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల, అన్నవరంలోని శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ఉన్నత పాఠశాలలోనూ ఈ మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాల్లోనూ మొత్తం 573 మంది విద్యార్థులు పరీక్షలను రాయనున్నారని ఆయన వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బందినీ, సామాగ్రినీ అందుబాటులో ఉంచి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎంఇఓ. వెంకటరమణ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయని, పరీక్ష రాసే విద్యార్థులు అందరూ ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలి అన్నారు. పదో తరగతి పరీక్షలు రాస్తున్న విధ్యార్థులను వారి తల్లితండ్రులు ఏ విధమైన ఒత్తిడులు లేకుండా, ప్రశాంతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలనని ఎంఇఓ వెంకటరమణ సూచించారు. ఈ పరీక్షార్థులు తమ పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు వినికిడిలో ఉన్న విషయమై ఇది వాస్తవమా అని ఆయనను ప్రశ్నించినపుడు ఆ విషయమై ప్రభుత్వం నుంచి తమ విద్యా శాఖకు ఏ సమాచారం లేదన్నారు. ఐతే పదో తరగతి పరీక్షార్థులు తమ హాల్ టికెట్లను బస్సు కండక్టరుకు చూపించి ఉచితంగా ప్రయాణం చేయొచ్చనే విషయాన్ని తామూ విన్నాము అన్నారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలి

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ రూరల్ గ్రామాలో తాగునీటి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా చీడిగలో శుక్రవారం పార్టీ బృందం పర్యటించింది. సిపిఎం నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పండురు చెరువు నీరు నేటికీ సమృద్ధిగా అందుబాటులోకి రాకపోవడం శోచనీయం అన్నారు. సిటీకి వెళ్లి తాగునీరు కొని తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. తక్షణం ఇంటింటికీ కుళాయి సౌకర్యం కల్పించి నీటి అవసరం తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రజలు పార్టీ బృందానికి తెలియజేసిన సమస్యల్లో దోమలు, కుక్కలు సమస్య కూడా తీవ్రంగా ఉన్నట్టు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు జరగక విద్యార్థులు, తల్లిదండ్రులు, రైతు సహాయం అందక వ్యవసాయదారులు ఇబ్బందులు పడుతున్నారని, డ్వాక్రా పేరుతో తీసుకుంటున్న రుణాలకు వడ్డీలు పెరిగి పోతున్నాయని, దొంగతనాలు కూడా పెరిగాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గంజాయి పూర్తిగా నివారణ కాలేదని యువత దాని బారిన పడకుండా కౌన్సిలింగ్ కార్యక్రమం చేపట్టాలని కోరారు.

## ఇద్దరు పిల్లలను క్రూరంగా చంపి..

# ఆ పై తండ్రి ఆత్మహత్య ..!



**సర్పవరం జంక్షన్ (కాకినాడ), విశ్వం వాయిస్ న్యూస్:** హెూలీ పండుగ రోజున కాకినాడ జిల్లాలో తీవ్ర విషాదం జరిగింది. ఇద్దరు పిల్లలను క్రూరంగా చంపి ఆ తరువాత తండ్రి కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ పోటీ ప్రపంచంలో తన పిల్లలు రాణించలేరని, దీంతో వారిని చంపేసినట్లు సూసైడ్ నోట్‌లో తండ్రి పేర్కొన్నాడు. ఈ ఘటన కాకినాడలోని సుబ్బారావునగర్‌లో జరిగింది. సర్పవరం సీఐ పెద్దిరాజు వివరాల మేరకు పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడేనికి చెందిన వానపల్లి చంద్రకిశోర్‌కు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం ఉంది. సొంతిల్లు, మంచి కుటుంబం ఉంది. కాకినాడ జిల్లా వాకలపూడిలోని ఓఎన్‌జీసీ కార్యాలయంలో అసిస్టెంట్ ఎకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. నగరంలోని ఓ ఫ్లాట్‌లో నివాసం ఉంటున్నాడు. అతనికి భార్య తనూజ, ఒకటో తరగతి చదివే జోషిల్ (7), యూకేజీ చదివే నిఖిల్ (6) పిల్లలున్నారు. వారు సరిగా చదవడం లేదంటూ ఇటీవలే పాఠశాలను మార్పించారు. అయితే హెూలీ పండుగ రోజున చంద్రకిశోర్ శుక్రవారం భార్య, పిల్లలను తీసుకుని తమ ఆఫీసులో పండుగ వేడుకలకు వెళ్లాడు. అక్కడే ఉండాలని పిల్లలకు యూనిఫాం కొలతలు తీయించడానికి టైలర్ వద్దకు తీసుకెళుతున్నానని, పది నిమిషాల్లో వస్తానని భార్య తనూజను అక్కడే ఉండాలని చెప్పి వెళ్లాడు. ఎంతసేపటికీ భర్త రాకపోవడంతో, ఫోన్ చేసినా ఎత్తకపోవంతో తనూజ తన తోటి ఉద్యోగులతో కలిసి ఇంటికి చేరారు. కిటికీలోంచి చూడగా, భర్త ఫ్యాన్‌కు ఉరేసుకొని చనిపోయి ఉన్నాడు. బలవంతంగా తలుపులు తెరిచి చూడగా, పిల్లలిద్దరూ కాళ్లూ చేతులకు కట్లతో నిండా నీళ్లు ఉన్న బకెట్‌లలో తలలు మునిగిపోయి ఉన్నారు. దీంతో ఒక్కసారిగా ఆమె కుప్పకూలిపోయింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో తన పిల్లలు పోటీ పడలేకపోతున్నారని, వారికి భవిష్యత్తు లేదని, అందుకే ఇద్దరు పిల్లలను చంపి తాను కూడా చనిపోతున్నానని చంద్రకిశోర్ సూసైడ్ నోటులో రాసినట్లు పోలీసులు తెలిపారు. ఆ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. తన తమ్ముడికి ఆర్థిక ఇబ్బందులేమీ లేవని, ఆస్తులు ఉన్నాయని, ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని మృతుడి సోదరుడు వాపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి పూజలు

**అన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రత్నగిరివాసుడైన సత్యదేవుడి సన్నిధిలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రవణ్‌కుమార్ కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆల య పీఆర్వో కృష్ణారావు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు అంద జేశారు. ద్రాక్షారామ భీమేశ్వరాలయాన్ని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రవణ్‌కుమార్ సతీసమేతంగా దర్శించుకున్నారు. స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. దర్శన అనంతరం వారికి వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు.



## శాస్త్రోక్తంగా నారసింహుని చక్రస్నానం

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి కోనేరు వద్ద చక్రస్నానం ఆగమ పండితులు, అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకుముందు అన్నవరం దేవస్థా నం ఈవో వీర్ల సుబ్బారావు, కోరుకొండ దేవస్థానం చైర్మన్ పరాసర రంగరాజ భట్టర్ స్వామి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దిగువ దేవస్థానం వద్ద స్వామికి సేవాకాలం నిర్వహించారు. అనంతరం అనంత పద్మనాభ స్వామివారిని, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని వేర్వేరు పల్లకీలలో ఆశీనులు గావించారు. అక్కడ శ్రీ లక్ష్మీనరసింహస్వామివారు, శ్రీభూ సమేత అనంత పద్మనాభస్వామి వారి సమక్షంలో ఆగమ బ్రహ్మాపాణింగపల్లి పవన్‌కుమార్ ఆచార్యు లు, అనువంశక అర్చక స్వాములు పెదపాటి గిరిధరాచార్యులు, సంతోషకుమార్ ఆచార్యులు ఈ చక్ర పెరుమాళ్ళకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.





# స్వచ్ఛభారత్ స్వచ్ఛ అవాస్ విజన్ 2047 దిశగా అడుగులు

**- గోదావరి పుష్కరాలను అత్యంత సమర్ధవంతంగా నిర్వహణకు ప్రణాళిక - మోడల్ టాయిలెట్ పనితీరును పరిశీలన - రోసారి ప్రొఫెషనల్ టీం అధికారులు సమీక్ష**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రానున్న 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి వినియోగం - దుర్గంధం లేని టాయిలెట్స్ ఏర్పాటు పై రోసారి ప్రొఫెషనల్ టీంతో శనివారం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, పార్ల మెంటు సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్‌లు సమావేశం నిర్వహించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం సాయంత్రం మేసర్స్ రోసారి ప్రొఫెషనల్‌తో "వాటర్ లెస్ - ఒడోర్ లెస్ " ప్రాజెక్ట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హేమంత్, సత్యనారాయణ వివ రించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ స్వచ్ఛ అవాస్ కార్యక్రమం కింద విజన్ 2047 దిశగా అడుగులు వేయడం జరుగుతోందన్నారు. ఇదే క్రమంలో రానున్న గోదావరీ పుష్కరాలను అత్యంత సమర్ధవంతంగా చేపట్టడం కోసం అందుబాటులో ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా టాయిలెట్స్ ఏర్పాటు చేసే క్రమంలో ప్రకృతి వనరులను సంరక్షించే దిశగా తక్కువ నీటి వినియోగం -బీ, వాసన లేని టాయిలెట్స్ ఏర్పాటు చేసే ప్రాజెక్ట్ ఆలోచన రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకోసం కంపెనీ ప్రతినిధులతో ప్రాజెక్ట్ పై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. మోడల్ టాయిలెట్ పనితీరు ను పరిశీలించినట్లు తెలిపారు. శానిటేషన్ నిర్వహణ వ్యవస్థ ను ఇటువంటి ప్రాజెక్ట్స్ చేపట్టడం ద్వారా సమర్ధవంతంగా సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ స్వభావ రీత్యా రూపొందించిన అంశాలని అంశాల వారీగా వివరించారు. నేటి పర్యావరణ సవాళ్లను



ఎదుర్కొనేందుకు రూపొందించబడిన వినూత్న పరిష్కారాల ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడం ద్వారా ప్రకృతి వనరుల సుస్థిరతను కాపాడడానికి ఈ ప్రాజెక్ట్ రూపొందించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి తాము ప్రతిపాదించిన అంశాలకి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.ఆదిశలో కొన్ని కీలకమైన అంశాలని సమావేశం దృష్టికి తీసుకు రావడం జరిగింది.




**ప్రకృతి వనరుల సంరక్షణ :** వాసన లేని మరియు నీరు లేని మూత్ర విసర్జన పరికరం యొక్క పరిశుభ్రతను పెంచడమే కాకుండా నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించడం తో పాటు గా స్థిరమైన పారిశుద్ధ్య నిర్వహణా సామర్థ్యం పెంచడం ఈ ప్రాజెక్ట్ లో ప్రధాన అంశం అని మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ ఎంపీకి వివరించారు. ఇటువంటి వినూత్న ప్రతిపాదనలు ద్వారా నదులు, చెరువులు మరియు స్విమ్మింగ్ పూల్స్ వంటి నీటి వనరులను పునరుద్ధరించడానికి మరియు శుద్ధి చేయడానికి, ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలను మరియు పరిశుభ్రమైన వాతావరణాలను ప్రోత్సహించడానికి అనువైన ప్రతిపాదన అని పేర్కొన్నారు . స్థిరమైన ప్రత్యామ్నాయాన్ని మరియు సంప్రదాయ ఇంధన వనరు లపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు. వాణిజ్య మరియు పర్యావరణ సాధ్యతను నిర్ధారించేటప్పుడు సమర్ధవంతమైన సౌకర్యాల నిర్వహణ విషయంలో ఈ ప్రాజెక్ట్ సమర్ధవంత మైన పనితీరు నిదర్శనం అని కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎమ్ సి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీటిని తింటే ఫ్లూ, జలుబు తగ్గుతుంది




సాధారణంగా మనకి క్లైమేట్ మారినప్పుడు లేదా సీజన్ మారినప్పుడు ఫ్లూ అనేది సాధారణమే. కానీ వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలి. లేదంటే మరింత ఎక్కువై పోతాయి. వీటి నుంచి ప్రతి ఒక్కరు బయట పడాలంటే ఆహా రంలో కూడా పలు మార్పులు చేసుకో వాలి. దీని వల్ల మనం ఆరోగ్యంగా ఉండవచ్చు. అయితే బాలన్స్ డైట్ తీసుకోవాలి అని మనకి తెలిసినదే. దాని కంటే ముందు పరిశుభ్రంగా ఉన్న ఆహా రం తీసుకోవడం చాలా ముఖ్యం. బ్యాలన్స్ డైట్‌లో కార్బో హైడ్రేట్స్, ప్రోటీన్స్, మినరల్స్, విటమి న్స్ వంటివి తప్పక తీసుకోండి. ప్రతి రోజు మీరు ఇటువంటివన్నీ మీ ఆహారంలో ఉండేటట్టు చూసుకోవడం చాలా అవసరం. మంచి ఆహారం తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యం ఉంటుంది. మంచి ఆరోగ్యం ఉండడం వల్ల మంచి జీవితం ఉంటుంది.కాబట్టి ఎప్పుడూ కూడా మంచి ఆరోగ్యం, శుభ్రమైన ఆహారం తీసుకోవడం చాలా ఉత్తమం. పైగా అనేక రకాల పండ్లు, కూరగాయల్లో చాలా న్యూట్రియెంట్స్ దాగి ఉంటాయి. అలానే చాలా ఔషధగుణాలు కూడా వాటిలో కలిగి ఉంటాయి. వీటి వల్ల మనకు వచ్చే జబ్బు లు లేదా వ్యాధులు కూడా నయం అయి పోతాయి. ఏ మందు లు లేకుండా ఎంతో నాచురల్‌గా వీటిని మనం క్యూర్ చేసు కోవచ్చు. ఇలా మనకి ఏమైనా సమస్యలు కలిగినప్పుడు ఆటో మేటిక్‌గా తీసుకున్న ఆహారం ద్వారా కూడా నయం అయిపోతూ ఉంటాయి.

# రాజమండ్రిలో వజ్ర్ జ్యుయలరీ ఎగ్జిబిషన్

**- రెండురోజుల ఎగ్జిబిషన్‌ని ప్రారంభించిన మాజీ ఎంపీ భరత్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ప్రకాశం నగర్ ప్రగతి హాస్పిటల్ ఎదురుగా రెండురోజులపాటు నిర్వహించే వజ్ర( వివిజెఆర్) జ్యుయలర్ ఎగ్జిబిషన్ ని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ శనివారం ప్రారంభించారు. జ్యోతిప్రకాశనం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ విభిన్న మోడల్స్ జ్యుయలరీ ఇందులో ఉందని, అన్ని ప్రాంతాల నుంచి వెరైటీ కలెక్షన్స్ తెచ్చి రాజమండ్రిలో ప్రదర్శనకు పెట్టడం అభినందనీయం అన్నారు. ఎవరైనా వెరైటీ జ్యుయలరీ కావాలనుకుంటే వజ్ర్ జ్యుయలర్స్ ఎగ్జిబిషన్‌కి సందర్శించాలని గోదావరి ప్రాంత ప్రజలకు ఆయన సూచించారు. కుటుంబాలతో సహా విచ్చేసి ఇక్కడ జ్యుయలరీ రకరకాలు చూడాలని ఆయన కోరారు.పెళ్లిళ్ల సీజన్ కనుక తక్కువ ధరకు వెరైటీ జ్యుయలరీ కొనుగోలు చేసుకోవాలన్నారు. రాజమండ్రి మేనేజర్ కిరణ్ హైదరాబాద్, విశాఖ పట్నం, తిరుపతి, రాజమండ్రిల లో తమకు బ్రాంచీలు ఉన్నాయని, అలాగే యూఎస్ లో కూడా ఉందని తెలిపారు. డైమండ్,అన్ని రకాల జ్యుయలరీ వస్తువులు ఈ ఎగ్జిబిషన్‌లో పెట్టామని తెలిపారు. ఆఫర్స్ కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. శని ఆది వారాలలో జరిగే ఎగ్జిబిషన్‌కి అందరూ విచ్చేయాలని కోరారు. తిరుపతి మేనేజర్



సురేష్ మాట్లాడుతూ తక్కువ ధరకు మంచి వెరైటీ జ్యుయలరీ ఇక్కడ దొరుకుతుందని తెలిపారు.ఇన్ స్టోర్ ఎగ్జిబిషన్ లో తక్కువ ధరకే జ్యుయలరీ అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. అందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

# 10 ఏళ్లలోపు పిల్లలను ముందు సీట్లో కూర్చోబెడుతున్నారా?

ప్రస్తుతం కుటుంబ ప్రయాణాలు ఎక్కువ అయ్యాయి. కారుతో భార్య, పిల్లలతో కలిసి సరదాగా బయటకు వెళ్లి తిరిగి రావడం లాంటి వాటిని చాలా మంది చేస్తున్నారు. అయితే ఇలా వెళ్తున్న పిల్లలను కొంతమంది ముందు సీట్లో కూర్చోబెడుతుంటారు. అలాగే వారిని పాఠశాలలకు తీసుకెళ్లేటప్పుడు కూడా తమ పక్కనే ముందు సీట్లో కూర్చోబెడతారు. అయితే ఇలా చేయడం ప్రమాదకరం అని చాలా మందికి తెలియదు. 13 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ముందు సీట్లో కూర్చోబెట్టవద్దని ఇటీవల శాస్త్రీయ అధ్యయనాలు పేర్కొంటున్నాయి. చంటి బిడ్డలతో కలిసి ప్రయాణించే వారు వెనుక సీట్లోనే కూర్చోవడం ఉత్తమం. వీటికి సంబంధించిన నియమాలు కూడా ఉన్నాయి. తాజాగా యుఏఈ ప్రభుత్వం 10 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను తమ ఒడిలో పెట్టుకుని ప్రయాణించే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల కాలంలో నిబంధనలు అతిక్రమించి ముందు సీట్లో పిల్లలతో ప్రయాణించిన వారిపై, అలాగే, దీనికి సంబంధించిన గతంలో జరిగిన ఉల్లంఘనలపై చర్యలకు ఉపక్రమించింది. పిల్లలు వాహనాల్లో ముందు సీట్లో కూర్చోవడానికి సంబంధించిన నిబంధనలను ఉల్లంఘించినందుకు తల్లిదండ్రులకు 400 దిర్హామ్‌ల జరిమానా విధించనుంది. అలాగే ఇదే సమయంలో అవగాహన సైతం కల్పించనుంది. 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు పిల్లలకు సీటు బెల్ట్ పెట్టడం సరైన విధానం కాదని చట్టం పేర్కొంటుంది. ఈ వయస్సు పిల్లలకు ప్రత్యేక చైల్డ్ సీటును ఉపయోగించాలని యుఏఈ ప్రభుత్వం చెబుతుంది. ఏదైనా ప్రమాద సమయంలో పిల్లలు ముందు సీట్లలో ఉన్నప్పుడు సీటు



బెల్ట్ తాకిడికి ఊపిరాడక చనిపోవడం వంటివి జరిగే అవకాశం ఉంది. ప్రమాదం జరిగినప్పుడు ఎయిర్‌బ్యాగ్ తెరుచుకునే వేగం చాలా ఎక్కువగా(200-300 ఎంఏహెచ్ వరకు) ఉంటుంది. చిన్న పిల్లల శరీరం పెద్దల కన్నా సున్నితంగా ఉండటంతో ఎయిర్‌బ్యాగ్ కారణంగా తీవ్ర గాయాలు లేదా ప్రాణాపాయం కలగవచ్చు. పెద్దల కోసం డిజైన్ చేసిన సీటు బెల్ట్‌లు చిన్న పిల్లలకు సరిగ్గా ఉండవు. అలాగే, యాక్సిడెంట్ అయినప్పుడు పిల్లలు విండ్‌షీల్డ్ గ్లాస్‌కి తగిలి తీవ్ర గాయాలు పొందే అవకాశం కూడా ఉంటుంది. ముందు భాగంలో పిల్లలు కూర్చుంటే బ్రేకింగ్ సమయాల్లో వేగంగా ముందుకు పడిపోవచ్చు. పిల్లల కోసం ప్రత్యేక చైల్డ్ సీటును ఉపయోగించడం ద్వారా వారికి ఎలాంటి ప్రమాదం జరగకుండా చూసుకోవచ్చు. కార్లలో ఐఎస్ఒఫిక్స్ సీట్లు ఉండేలా చూడాలి. ఇండియాలో 1989 సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్‌లోని సెక్షన్ 125(1) ఎ ప్రకారం, ఏడు సీట్లకు మించని వాహనాలలో డ్రైవర్, ముందు సీట్లో కూర్చున్న వారు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలి.

## ఒక్కసారి ఛార్జ్ చేస్తే హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్లొచ్చే
# టాటా కారు టెస్ట్ డ్రైవ్‌లో కెమెరాకు చిక్కిందోచ్

టాటా మోటార్స్ గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. కొన్ని దశాబ్ధాలుగా నాణ్యమైన వాహనాలను ఉత్పత్తి చేస్తూ విశ్వసనీయతకు పెట్టింది పేరుగా నిలిచింది. ఈ కంపెనీ కారు కొనుగోలు చేస్తే సేఫ్టీ గ్యారంటీ అన్న పేరు ముద్ర పడిపోయింది. అందుకే కస్టమర్లు కారు కొనుగోలు చేయాలనుకుంటే వారి బెస్ట్ ఛాయిస్ ఈ కంపెనీదే అవుతుంది. లేటెస్ట్ టెక్నాలజీని ఉపయో గించుకుని ఎప్పటికప్పుడు నయా కార్లను మార్కెట్లోకి తీసుకొస్తుంది టాటా కంపెనీ. టాటా మోటార్స్ నుండి విడుదల కానున్న తదుపరి అత్యంత వెయిటింగ్ కారు సియెర్రా. టాటా సియెర్రా 25 సంవత్సరాల క్రితం 2000లలో మొదటిసారి అమ్ము డైన కారురు. ప్రస్తుత ఆధునిక ప్రపంచానికి అనుగుణంగా ఉండే కొత్త లుక్‌తో టాటా దీనిని పరిచయం చేయబోతోంది. టాటా మోటార్స్ సియెర్రా రూపానికి పేటెంట్ పొందిందని మా డ్రైవ్ స్పార్క్ వెబ్ సైట్లో చూశాము. కాకాపోతే టాటా మోటార్స్ తన సియెర్రాను కొత్త ఈవీ మోడల్ లో తిరిగి తీసుకురాబోతుంది. టాటా ఈవీ ఉత్పత్తి మోడల్ ను ఈ జనవరి భారత్ మొబిలిటీ ఎక్స్ పోలో ప్రదర్శించనున్నారు. ఎలక్ట్రిక్, ఐసీఈ (ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్) ఆప్షన్లతో 2025నాటికి దేశీయంగా అందుబాటు లోకి రాబోతుంది. ఈ క్రమంలో టాటా సియెర్రా కార్లను నిరంతరం టెస్ట్ డ్రైవ్‌లను నిర్వహిస్తున్నారు. గత ఫిబ్రవరిలో కూడా సియెర్రాను రోడ్డు మీద నడుపుతున్న దృశ్యాలు కనిపించాయి. తాజాగా సియెర్రాను మళ్లీ పూర్తిగా కవర్లతో కప్పి పబ్లిక్ లో టెస్టింగ్ నిర్వహించారు. ఇది ఎక్కడ జరిగిందో తెలియదు కానీ ప్రస్తుతం అందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. భవిష్యత్తులో సియెర్రాను ఎలక్ట్రిక్ వెర్షన్‌లో విడుదల చేయాలని టాటా యోచిస్తోంది.




## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ సామాగ్రి అందజేత



**- ఎల్ ఎఫ్ జె సి వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వితరణ**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సోమవారం నుండి జరగబోయే పదో తరగతి పరీక్షలకు స్థానిక ఎల్ ఎఫ్ జె సి వెల్ఫేర్ ఫౌండేషన్ నేతృత్వంలో వేమగిరి జెడ్పి హైస్కూలు విద్యార్థినీ విద్యార్థులకు ఆచార్య ఉదయ్ కుమార్,పాస్టర్ రాబర్ట్ , పాస్టర్ ఫిలిప్ ఎగ్జామ్ పాడ్స్,పెన్ పెన్సిల్ సెట్,లాంగ్ స్కేల్ అందజేసారు. పరీక్షల కోసం విలువైన సూచనలు సలహాలు ఇచ్చి దీవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వెలుగుబంటి నాని, స్థానిక జెడ్ పి హెచ్ స్కూల్ హెచ్.ఎం సత్యనారాయణ, సంగీత రాబర్ట్,అరుణ ఫిలిప్, సిస్టర్ విజయ గ్రేస్, ఆర్గోస్ ఏరియా సూపర్వైజర్ అనిల్, స్థానిక బిజినెస్ మాన్ సల్మాన్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి రైల్వే చీఫ్ క్రూ కంట్రోలర్ గా బాధ్యతలు స్వీకరించిన పి శ్రీనివాసరావు




**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే రాజమండ్రిలో చీఫ్ క్రూ కంట్రోలర్ గా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. రాజమండ్రి కార్యాలయంలో ఇంతవరకు ఇదే పదవిలో ఉన్న బీవీ బీకే రెడ్డి స్వచ్ఛందంగా పదవి విరమణ చేయడంతో ఆయన నుంచి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా 37 సంవత్సరాల నుంచి రైల్వేలో వివిధ హోదాల్లో పని చేసి ప్రమోషన్ పై ఈ పదవిలోకి వచ్చినట్లు తెలిపారు. ఈ పరిధిలో లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు సుమారు 800 మంది లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, ఇతర అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు, క్రింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ తన విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానని శ్రీనివాసరావు తెలిపారు.



ఆదివారం 16/మార్చి/2025
www.viswamvoice.com
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

# రాబిన్ హుడ్' సినిమాకు రాజమండ్రి సెంటిమెంట్

- సినిమాలో ట్విస్టులు, పాటలు , డాన్స్ అన్నీ అలరిస్తాయి
- భీష్మ సినిమాలాగే హిట్ అవుతుందన్న నమ్మకం ఉంది
- హీరో నితిన్
- గ్రౌండ్ ప్రమోషన్ రాజమండ్రిలో ప్రారంభించండం అనందంగా ఉంది
- దర్శకుడు వెంకీ కుడుముల
- పిల్లలతో సహా చూడతగ్గ కుటుంబ కథా చిత్రం ఇది
- హీరోయిన్ శ్రీలీల



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భీష్మ సినిమాలాగే రాబిన్ హుడ్ సినిమా కూడా మంచి హిట్ అవుతుందన్న గట్టి నమ్మకంతో ఉన్నామని, రాజమండ్రిలో సినిమా షూటింగ్ జరగడం కూడా హిట్ సెంటిమెంట్ కి కారణమని రాబిన్ హుడ్ సినిమా హీరో నితిన్ చెప్పారు.మైత్రి మూవీ మేకర్స్ సమర్పణలో వెంకీ కుడుముల దర్శకత్వం లో నితిన్,శ్రీ లీల హీరో, హీరోయిన్లుగా నటించిన 'రాబిన్ హుడ్' సినిమా మార్చి 28న విడుదలకానున్న నేపథ్యంలో ప్రమోషన్ లో భాగంగా చిత్ర బృందం రాజమండ్రిలో శనివారం మధ్యాహ్నం సందడి చేసింది. ఈ సందర్భంగా స్థానిక మంజీరా హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో హీరో నితిన్ మాట్లాడుతూ రాబిన్ హుడ్ సినిమా షూటింగ్,పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా మొత్తం పూర్తయిందని తెలిపారు. భీష్మ సినిమా రాజమండ్రిలో షూటింగ్ చేయడం, అది మంచి విజయం సాధించడం నేపథ్యంలో రాజమండ్రిలో షూటింగ్ జరుపుకున్న రాబిన్ హుడ్ సినిమా కూడా మంచి హిట్ అవుతుందని భావిస్తున్నామని హీరో నితిన్ నమ్మకంగా చెప్పారు. ఈ సినిమాలో ట్విస్టులు ఉంటాయని, జీవి ప్రకాష్ పాటలు ,డాన్స్ ,అన్నీ అలరిస్తాయని ఆయన తెలిపారు.శ్రీలీల కు డాన్సర్ గా మంచి పేరు ఉందని,అయితే ఈ సినిమాతో నటన పరంగా కూడా మంచి గుర్తింపు లభిస్తుందని నితిన్ అన్నారు. మార్చి 28న థియేట్లలో సందడి చేయనున్న ఈ సినిమాను కుటుంబ సమేతంగా చూసి ఆదరించాలని ప్రేక్షకులను ఆయన కోరారు. చిత్ర దర్శకుడు,రచయిత వెంకీ కుడుముల మాట్లాడుతూ చలో సినిమా రాజమండ్రిలో షూటింగ్ చేశామని,అలాగే భీష్మ సినిమా కడియంలో షూట్ చేశామని, ఇప్పుడు రాబిన్ హుడ్ సినిమా కూడా పంటు మీద శీను రాజమండ్రి పక్కన షూటింగ్ చేశామని వివరించారు. అందుచేత రాజమండ్రితో తనకు అనుబంధం ఏర్పడిందని ఆయన గుర్తుచేసుకున్నారు. రాబిన్ హుడ్ సినిమా ప్రమోషన్ రాజమండ్రి నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడి ప్రజలు సినిమా ప్రియులని తెలిపారు. రాబిట్ ఫుడ్ టీజర్ సాంగ్స్ కు మంచి ఆదరణ ఇచ్చారని వివరించారు. ఈ సందర్భంగా సంగీత దర్శకులు జీవి ప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమా కు పనిచేసిన నటులు టెక్నీషియన్లకు కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 28న రాబిన్ హుడ్ సినిమాతో మీ ముందుకు వస్తున్నామని అన్నారు. రాజమండ్రి వచ్చినప్పుడల్లా వెంకీ 3,4 కేజీలు పెరుగుతారని నితిన్ సరదాగా వ్యాఖ్యానించడంతో తనకు రాజమండ్రి రోజు మిల్క్ చాలా ఇష్టమని వెంకీ చెప్పుకొచ్చారు. హీరోయిన్ శ్రీ లీల మాట్లాడుతూ రాజమండ్రి తనకు కొత్త కాదని, తరచూ ప్రారంభోత్సవాలకు వస్తుంటానని గుర్తుచేసారు. ఇక్కడే తనకు గ్రాండ్ ఫాదర్, గ్రాండ్ మదర్ ఉన్నారని తెలిపారు. రాబిన్ హుడ్ చిత్రంలో మంచి క్యారెక్టర్ చేశానని, సినిమా షూటింగ్ సమయంలో బాగా ఎంజాయ్ చేస్తూ నటించానని తెలిపారు. ఒకపాటలో కూడా రాజమండ్రి రాజమండ్రి అని ఉందని ఆమె నవ్వుతూ చెప్పారు. ఇంతవరకు ఏ సినిమాలో చేయని విధంగా నా కేరక్టర్ డిజైన్ చేసారని, అందరినీ తన నటన ఆకట్టుకుంటుందని శ్రీలీల తెలిపారు.మార్చి 28వ తేదీన విడుదలయ్యే ఈ సినిమాను కుటుంబ సమేతంగా చూసి,ఆనందించాలని ఆమె కోరారు. ముఖ్యంగా పిల్లలను తీసుకుని సినిమాకు రావాలన్నారు. నిర్మాత ఎన్నేని నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం

**- "స్వచ్ఛ్ దివాస్... స్వచ్ఛ్ఆంధ్ర" కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్లాస్టిక్‌ను నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన మనపై ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.స్థానిక పుష్కరాల రేవు వద్ద జరిగిన "స్వచ్ఛ్ దివాస్...స్వచ్ఛ్ఆంధ్ర" కార్యక్రమానికి ఆయన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, కలెక్టర్ పి ప్రశాంతి, ప్రత్యేక అధికారి ప్రవీణ కుమార్, కమిషనర్ కేతన్ గర్గ్, ఎస్పీ నరసింహ కిషోర్ తదితరులతో కలిసి హాజరై సంతకాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ "స్వచ్ఛ ఆంధ్ర" కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగానికి మనమంతా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. "మన దేశం పరిశుభ్రంగా ఉండాలని గాంధీజీ తపించారని, ప్రధాని మోదీ సారథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారన్నారు. పారిశుద్ధ్య సాధన దిశగా మనమంతా చేతులు కలపాలన్నారు. మన ఇంటిని ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో సమాజాన్ని కూడా అదే రీతిలో చూడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం మనమంతా సేవకులుగా పనిచేసి.. సమాజహితం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాస్, బుడ్డిగ రాధా, మజ్జి రాంబాబు, నల్లం శ్రీను, శెట్టి జషదీష్, రుంకాని విజయ్, దాస్యం ప్రసాద్, నందు, చాపల చిన్నరాజు, కందికొండ అనంత్,నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ సభ ..వర్మ రాజకీయ భిక్ష.., చంద్రబాబు దయ పవన్ కళ్యాణ్ కు వరం కాదా !

**ఓడ మల్లన్న.. బోడి మల్లయ్య సామెత పై రాజకీయ విశ్లేషణ..- మేడా శ్రీనివాస్ అర్పిసి ..**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జనసేన ఆవిర్భావ సభ లో నాగబాబు వక్ర మాటలు చంద్రబాబు మదిలో వున్న మంత్రి పదవిని దూరం చేస్తుందా ! పవన్ కళ్యాణ్ మాదిరి ఉండాలి లేకుంటే పవన్ కళ్యాణ్ వంటి నాయకుని వద్ద ఉండాలి అని నాగబాబు యువతకు సదేశం .. జనం నవ్వి పోతున్నారు నాగబాబు .. పిఠాపురంలో పవన్ గెలుపుకు ఎవరైనా కారణం అనుకుంటే అది వారి ఖర్మ అని నాగబాబు మాటలు పరోక్షంగా వర్మ ను ఉద్దేశించి నట్టుగానే పిఠాపురం ప్రజలు బావిస్తున్నారా ! అంత మాటను భావిస్తున్నట్టే కదా .. సభలో పవన్ మాటలు సైతం సుదీర్ఘ అనుభవం గల చంద్రబాబు ను అవమానించి నట్టుగా వున్నాయి . పవన్ కళ్యాణ్ కారణం గానే చంద్రబాబు కు అధికారం సాధ్యం అయ్యింది అన్నట్టుగా మాట్లాడిన పవన్ కళ్యాణ్ మాటలు చంద్రబాబు హృదయాన్ని గాయపరిచినట్టే కదా ! అందులో సందేహం ఎందుకు .. నిజానికి చంద్రబాబు పవన్ కళ్యాణ్ ను పూర్తి స్థాయిలో ఆశీర్వదించక పోతే జగన్ అన్నట్టుగానే పవన్ కళ్యాణ్ అసెంబ్లీ గేటు దాటేవారా ! పవన్ కళ్యాణ్ శక్తి ఏమిటో ఒంటరిగా పోటి చేసినప్పుడు తెలిసింది కదా ! మళ్ళీ ఈ పెద్ద పెద్ద మాటలు ఎందుకు ఓడ మల్లన్నా .. జనసేన ఆవిర్భావ సభలో పవన్ కళ్యాణ్ కు నేడు ఈ స్థాయి గొప్ప స్థానం కల్పించిన వర్మ కృషి కి కనీసం సభ సాక్షిగా కనీసం అభినందనలు తెలపక పోగా అవమానించే రీతిలో అన్నదమ్ములు ఇద్దరు మాట్లాడటం తెలుగు తమ్ముళ్లను , పిఠాపురం ప్రజలను మనస్థాపానికి గురిచేసింది .. బోడి మల్లయ్య ... ఎన్నికల సమయంలో నా గెలుపును వర్మ , వారి కుమారుడికి అప్పగిస్తున్నాను అని ప్రాధేయ పడిన పవన్ కళ్యాణ్ నేడు అందుకు భిన్నంగా ప్రవర్తించటం వెనుక కారణం నియోజక వర్గంలో వర్మ కు గల పట్టుకు భపడుతున్నట్టే కదా ! ముమ్మాటికి వర్మ లేకుంటే పిఠాపురంలో 300 ఓట్లు దాటునా ! పవన్ కళ్యాణ్.. నాగబాబు దుందుడుకు మాటలను పవన్ కళ్యాణ్ ఇప్పటి వరకు ఖండించక పోవటం అనేక అనుమానాలకు కలిగిస్తున్నాయి . పవన్ కళ్యాణ్ పార్టీ ని నడుపుతారా ! కూటమిలో పూర్తిగా విలీనం చేస్తారా ! అనే సందేహాలు కలుగుతున్నాయి . 4 దాశాబ్దల తెలుగుదేశం పార్టీ ని పవన్ కళ్యాణ్ నిలబెట్టడం ఏమిటి .. మల్లయ్యా అని ప్రస్తుతం ఇదే కామెడీ చర్చ ఊరు ఓడ.. నాగబాబు మాటల వెనుక పవన్ ప్రమేయం లేకపోతుందా ! ఇప్పటికే నెటిజన్లు నాగ బాబు మాటలపై విస్తుబోతున్నారు . పవన్ మాటల కామెడి జబర్దస్త్ కామెడీని మర్పిస్తుంది. ఎవరితో పెటుకున్నా మా ఉమ్మడి జిల్లా పిఠాపురం ప్రజలతో పెట్టుకోవద్దు పవన్ కళ్యాణ్ .. లో లోన పిఠాపురం వాసులు గుసగుసలు .. మళ్ళీ ఎన్నికలకు పవన్ కళ్యాణ్ పిఠాపురం నుండి పోటి చేస్తారా ! నాగబాబు మాటల తోను, పవన్ కళ్యాణ్ చేష్టల తోను పిఠాపురం నియోజకవర్గంపై ఆశలు వదులు కోవటమేనా ! వర్మ మౌనం పవన్ కళ్యాణ్ కు పెద్ద సునామిని తెచ్చి పెట్టటం ఖాయం . ఇప్పుడు ఉన్న పళంగా పిఠాపురం నియోజకవర్గంకు ఎన్నిక పెడితే బారి స్థాయిలో పవన్ కళ్యాణ్ కు ఓటమి తప్పదు . అదే నియోజకవర్గంలో ఇండిపెండెంట్ గా పోటి చేసి గెలిచిన దమ్మున్నోడు వర్మ అంటు స్థానికులు కితాబులు కురిపిస్తున్నారు.

చంద్రబాబు పవన్ కళ్యాణ్ ను వదిలినా, పవన్ కళ్యాణ్ కూటమికి దూరం అయ్యినా పవన్ కళ్యాణ్ రాజకీయ భవిష్యత్ ప్రశ్నర్థకమే . ఏది ఏమైనప్పటికి నియోజకవర్గంలో పిఠాపురంలో రాజకీయ బిక్ష పెట్టింది వర్మ అని , ఉప ముఖ్యమంత్రి స్థాయి కల్పించింది చంద్రబాబు అని జనసేన పార్టీ వారే అంగీకరించటం విశేషం. అది మరవాలి అనుకుంటే పవన్ కళ్యాణ్ కు పాత రోజులు తధ్యం అని మేడా శ్రీనివాస్ హితవు పలికారు.

# మహిళలకు "శక్తి"వంతమైన యాప్

- దిక్కులేని "దిశ"లా కాదు... సమర్థవంతంగా పని చేస్తుంది
- ఆపదలో ఉన్న మహిళలకు ఆపద్బాంధవి
- గత వైకాపా పాలనలో మహిళలపై అనేక దాడులు... అత్యాచారాలు
- మీడియా సమావేశంలో తెలుగు మహిళలు మాలే... కోసూరి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తమ కూటమి ప్రభుత్వం మహిళల భద్రత కోసం మహిళ దినోత్సవం సందర్భంగా తీసుకువచ్చిన "శక్తి" యాప్ మహిళకు చాలా శక్తివంతమైన ఆయుధమని రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి పేర్కొన్నారు.స్థానిక ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ తదితరులతో కలిసి మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కూటమి ప్రభుత్వం మహిళల భద్రతకై కొత్త యాప్ తీసుకొచ్చిందన్నారు. ఈ యాప్ మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలోని దిశ యాప్ మాదిరిగా కాకుండా పలు అధునాతన భద్రతా ఫీచర్లను ఈ "శక్తి" యాప్‌కు జోడిరచిందన్నారు. మహిళలకు ఆపద కాలంలో అత్యవసర సహాయం అందించేందుకు "శక్తి" యాప్ కీలకంగా పనిచేస్తుందన్నా రు. వన్ టచ్ ఎస్ఓఎస్ బటన్ నొక్కిన వెంటనే పోలీసులను అలర్ట్ చేసి సహాయం అందిస్తుందని వివరించారు. షేక్ ట్రిగర్-హ్యాండ్ గెస్టర్ ఎస్ఓఎస్ యాప్ ఓపేన్ చేయకుండానే ఎస్ఓఎస్ అలర్ట్ పంపించవచ్చని సూచించారు. తద్వారా పోలీసు అధికారులు తక్షణమే స్పందించేందుకు దోహదం చేస్తుందన్నారు. ఆడబిడ్డల జోలికొస్తే ఖబడ్దార్.. అదే మీకు చివరి రోజు అవుతుందని తమ నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెచ్చరికలు జారీ చేశారని గుర్తు చేశారు.


**కూటమి పాలనలో మహిళలకు ఆర్థిక స్వావలంబన :**

వైసీపీ ప్రభుత్వంలో నిర్వీర్యం చేసిన డ్వాక్రా సంఘాలకు పూర్వ వైభవం తెచ్చే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మాలే విజయలక్ష్మి అన్నారు. జగన్ హయాంలో గడిచిన ఐదేళ్లలో సున్నా వడ్డీ రుణాల పరిమితి రూ. 3 లక్షలు కాగా చంద్రబాబు ప్రభుత్వం దాన్ని రూ. 5 లక్షలకు పెంచిందన్నారు. ఇందు కోసం 2024-25 బడ్జెట్ లోనే సున్నా వడ్డీ పథకానికి రూ. 1,250 కోట్లు కేటాయించారని,అర్బన్ లో అమలుకు రూ.300 కోట్లు, రూరల్ ప్రాంతాల్లో అమలుకు రూ. 950 కోట్లు ప్రతిపాదించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్వాక్రాలోని ఎస్సీ, ఎస్టీ మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు ఒక్కో సభ్యురాలికి రూ. 50 వేల నుంచి రూ. 5 లక్షల వరకూ వడ్డీ లేని రుణాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, ఈ వడ్డీ రాయితీ రుణాలను ప్రభుత్వం త్వరలో రూ. 10 లక్షలకు పెంచనుందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేలా కూటమి ప్రభుత్వం పెట్టుబడి రాయితీని 35% నుంచి 45% కు పెంచిందన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అంగన్వాడీలు, ఆశా వర్కర్లు ఎన్నాళ్లగానో ఎదురు చూస్తున్న గ్రాట్యుటీ చెల్లింపులకు శ్రీకారం చుట్టిందని, అంగన్వాడీల గ్రాట్యుటీ చెల్లింపుల కోసం బడ్జెట్‌లో 60 కోట్లు కేటాయించిందని మాలే విజయలక్ష్మి పేర్కొన్నారు. కోసూరి చండీప్రియ మాట్లాడుతూ జగన్ పాలనలో డ్వాక్రాలను నిర్వీర్యం చేశారని, అయితే టీడీపీ ఆవిర్భావం నుండి మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోందన్నారు. ఇంటిని సమర్థవంతంగా నిడిపే మహిళ, రాజకీయాల్లోనూ మరింత రాణించి సత్తా చాటగలదని గుర్తించిన అన్న ఎన్టీఆర్ పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని గుర్తు చేశారు. దానికి కొనసాగింపుగా చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా పథకానికి శ్రీకారం చుట్టి వారి జీవన స్థితిగతులను మార్చారని అన్నారు. మహిళల పేరుమీద ఇళ్లపట్టాలు, ఇంటి నిర్మాణం, భూమి కొనుగోలు వంటి పథకాలు ఎన్నో ఆచరణాత్మకంగా అమలు చేసి చూపించారన్నారు. దీనికి కొనసాగింపుగా కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ 2025 -26 బడ్జెట్ లో మహిళా శిశు సంక్షేమానికి రూ.4332 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. 2025 -26 రాష్ట్ర బడ్జెట్ ప్రత్యేకించి మహిళల బడ్జెట్ అని చెప్పుకోవచ్చని, మహిళల సంక్షేమానికి, ఆర్థిక పరిపుష్టికి తోడ్పడి రాష్ట్రంలోని మహిళల సాధికారతకు బాటలు వేస్తుందన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో మహిళలు ఉన్నారన్న సంగతే మరిచి బడ్జెట్ లో వారికి అన్యాయం చేశారని మండిపడ్డారు. కేటాయింపు నిధులన్నీ కమిషన్ల కోసమే తప్పించి మహిళా సంక్షేమానికి ఉపయోగపడిరది ఆవగింజంత అయినా లేదని విమర్శించారు.

**మహిళలను దగా చేసిన జగన్ రెడ్డి :**

తల్లీ, చెల్లిని గెంటేసిన జగన్‌కు మహిళలను అక్క, చెల్లి అనే అర్హతెక్కడిదని ప్రశ్నించారు. ఉచితంగా ఇళ్లు ఇస్తానని నమ్మించి మాట తప్పి ఓటీఎస్ పేరుతో ఒక్కో మహిళ నుంచి రూ.10 వేల నుంచి రూ.30 వేలు బలవంతంగా వసూలు చేశాడని విమర్శించారు. పెళ్లి కానుకల రద్దు, కఠిన నిబంధనల వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం చేశారన్నారు. అంగన్వాడీల జీతాలు చంద్రన్న రూ.6,300 పెంచగా జగన్ పెంచింది కేవలం రూ.1000 మాత్రమేనని, జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4% కాగా, ఏపీలో జగన్ పాలనలో మాత్రం 96.2% నమోదు కావడం మహిళా భద్రతలో జగన్ రెడ్డి డొల్లతనాన్ని తెలియజేస్తోందన్నారు. వైసీపీ పాలనలో 30,196 మంది మహిళలు, చిన్నారులు మిస్సయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రన్న పాలనలో సున్నా వడ్డీని రూ.5 లక్షల వరకు అమలు చేస్తే, రూ.10 లక్షలకు పెంచుతానని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రూ.3 లక్షలకు కుదించాడని, ఆ రూ.3 లక్షలకు వడ్డీ కూడా కేంద్రమే భరించింది తప్ప.. జగన్ రెడ్డి ఇచ్చింది సున్నా అని పేర్కొన్నారు. 10 వేల కోట్ల పొదుపు సొమ్ము, రూ.2100 కోట్ల అభయహస్తం నిధులు దోచేసిన జగన్ రెడ్డి డ్వాక్రా వ్యవస్థ గురించి మాట్లాడే కనీస అర్హత ఉందా? అని ప్రశ్నించారు. మాజీ కార్పొరేటర్, పార్టీ సీనియర్ నాకురాలు ద్వారా పార్వతి సుందరి మాట్లాడుతూ అధికారంలో ఉండగా వైకాపా టిడ్కో ఇళ్లను సర్వనాశనం చేసిందన్నారు. ఇప్పుడు అధికారంలోకి ఉన్న కూటమి ప్రభుత్వం అర్హులందరికీ ఇళ్లు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తోందన్నారు. ఇదే విషయమై ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అసెంబ్లీలో ప్రస్తావించారన్నారు. మీడియా సమావేశంలో తెలుగు మహిళలు తురకల నిర్మల, బోను ఈశ్వరి, మీసాల నాగమణి, కానేటి కృపామణి, బర్ల గిరిజ, లక్ష్మి, లీలావతి, మోతా నాగలక్ష్మి, తుల్లి పద్మ పాల్గొన్నారు.

# కోరుకొండ నరసన్న కళ్యాణ హుండీ ఆదాయం 23.35 లక్షలు



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి వార్షిక కళ్యాణోత్సవములకు23.25 లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు అన్నవరం దేవస్థానం ఈవో సుబ్బారావు తెలిపారు. శనివారం ఆలయ వంశపారం పర్య ధర్మకర్త ఎస్పీ రంగరాజ బట్టర్, అన్నవరం దేవస్థానం అధికారులు, భక్తుల సమక్షంలో స్వామివారి హుండీలను లెక్కించారు. 2025 దివ్య కళ్యాణ మహోత్సవాల ఆదాయ వివరములు. కళ్యాణములు 2లక్షల 10వేల 924, దర్శనములు 2లక్షల 37వేల 530,లడ్డూ ప్రసాదం 4లక్షల 6వేల700, లైసెన్సులు1లక్ష 88వేల 400, కట్నాలు 40 వేల618,హుండీ 12 లక్షల 41వేల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. మొత్తంగా 23లక్షల 25వేల 537 రూపాయల ఆదాయం చేకూరిందన్నారు. అన్న ప్రసాదం 70వేల 595 రూపాయలు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రంగరాజ బట్టర్, అన్నవరం దేవస్థానం అధికారులు చంద్రశేఖర్, జగ్గారావు, వాసు రాంజీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధమ మేయరు ఎం.ఎస్.చక్రవర్తి విగ్రహం ఏర్పాటు చేయాలి

**- చక్రవర్తి సతీమణి లక్ష్మీ చక్రవర్తి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి నగర ప్రథమ మేయరు ఎం.ఎస్.చక్రవర్తి విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయాలని ఆయన సతీమణి లక్ష్మీ చక్రవర్తి విజ్ఞప్తి చేశారు.బత్తిన సుబ్బారావు సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం నగరంలో జరిగిన మాన్యవర్ కాన్షీరామ్ 91 వ జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు లక్ష్మీ శ్రీనివాస్ రాజమండ్రి విచ్చేశారు.ఈ సందర్భంగా సేవా సమితి వ్యవస్థాపక చైర్మన్ బర్రే కొండబాబు ఆధ్వర్యంలో బత్తిన నగర్ లోని ఒక పేద కుటుంబానికి లక్ష్మీ చక్రవర్తి చేతుల మీదుగా బియ్యం, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, నగదు, నూతన వస్త్రాలు అందచేశారు.ఈ సందర్భంగా ఆమెను మహిళలు ఘనంగా సత్కరించారు. అనంతరం లక్ష్మీ చక్రవర్తి మాట్లాడుతూ 2003 పుష్కరాలు విజయవంతం నిర్వహించడానికి తన భర్త చక్రవర్తి కృషి చేశారని, నగరాన్ని అభివృద్ధి చేశారని ఎక్కడా ఒక్క సంఘటన జరగకుండా పుష్కరాలు జరిగాయని గుర్తు చేశారు. అలాంటి నగర ప్రథమ మేయరుకు విగ్రహం నగరపాలక సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా మనవహారం




**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండ లంలో మండల కేంద్రమైన కూనవరం గ్రామంలో ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో మానవహారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ కవర్లు వద్దు క్లాత్ సంచులు ముద్దు అని కూనవరం తహసీల్దార్ శ్రీనివాస్ రావు అన్నారు.పాత బస్ స్టాండ్ సెంటర్ లో హై స్కూల్ విద్యార్థులు ప్రదర్శన నిర్వహించి మానవహారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హేమంత్ కుమార్ , వైస్ ఎంపీపీ సాంబశివ రావు,ఎంపిడిఓ రామాంజనేయ ప్రసాద్, ఎస్ ఐ లతా శ్రీ,కార్యదర్శి సురేష్, వీఆర్వో వెంకన్న, ఏపిఓ శ్రీకాంత్, హెచ్ఎం అప్పారావు, అంగన్వాడి సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఊబిలో కూరుకుపోయి మృతి చెందిన విద్యార్థి



**చింతపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంచింతపల్లి లో తేదీ 14-03-2025 శుక్రవారం జరిగిన చింతపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల -2 ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి పాంగి ఏసేపు 12 సంవత్సరాలు దగ్గరలో ఉన్నటువంటి చిలకల మామిడి పంట పొలాల్లో బావి వద్దకు వెళ్లి స్నానం చేస్తుండగా ఊబిలో కూరుకుపోయి మృతి చెందిన ఘటనలో ఆశ్రమం ఉన్నత పాఠశాల HWO ఉగ్రాంగి గణేష్ రావు, డ్రిల్లు టీచర్ అప్పన్న, ఇంగ్లీష్ టీచర్ సతీష్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గారు ఆదేశాలనుసారం డిప్యూటీ డైరెక్టర్ రజిని సస్పెండ్ చేస్తున్నట్లు తెలియజేశారు



### ఏక వినియోగ ప్లాస్టిక్ నిర్మూలనకు
# ప్రజలందరూ సహకరించండి
### కూనవరం మండలం అటవీ శాఖ

**సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి కె .వి .ఎస్ . రాఘవ రావు, అటవీ రేంజ్ అధికారి ఎం.కరుణాకర్.**




**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:**

అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలోని అటవీ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అతని శాఖ సిబ్బంది మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నిర్మూలన భాధ్యత తీసుకొని అందుకు కృషి చేయాలని, స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని కూనవరం సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి కె .వి .ఎస్ . రాఘవ రావు పిలుపునిచ్చారు. కూనవరం రేంజ్ పరిధిలోని నాగులమ్మ తల్లి గద్దె సమీపంలో ఉన్న భక్తులకు ప్లాస్టిక్ నిర్మూలనపై ఏక వినియోగ ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమంపై అక్కడి భక్తులకు, భగవాన్ పురం గ్రామస్థులకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం. కరుణాకర్ అవగాహన కల్పించారు. 2022 జూలై నుండి ఏక వినియోగ 12 రకాల ప్లాస్టిక్ వస్తువులైన ప్లాస్టిక్ జెండాలు, ఇయర్ బడ్స్, స్టిక్కర్స్, గ్లాసులు, స్పూన్స్, కవర్లు ను కేంద్ర ప్రభుత్వం నిషేధించి రెండున్నర సంవత్సరాలు అయినప్పటికీ, ఇంకా వాటిని ప్రజలు వినియోగిస్తున్నారని వాపోయారు. మన పర్యావరణాన్ని ప్రమాదకరమైన స్థాయికి తీసుకొస్తున్న ప్లాస్టిక్ ను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని, ప్లాస్టిక్ కారణంగా జరుగుతున్న అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని కూనవరం అటవీ రేంజ్ అధికారి ఎం. కరుణాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా భగవాన్ పురం లోని అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ రహిత ఆడవులే లక్ష్యంగా అటవీ సిబ్బంది మరియు స్థానిక పాఠశాల విద్యార్థులతో కలిసి 8 బస్తాల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో డి వై .ఆర్ .ఓ అనిల్ కుమార్, ఎఫ్.ఎస్.ఓ లు సాయి వెంకటరమణ, విజయలక్ష్మి, శంకర్ రెడ్డి, ప్రసన్న కుమార్, ఎఫ్ బి ఓ లు కాంతారావు, శివుడు, సుబ్బయ్య,జంపన్న రాజు, దుర్గా భవాని, నాగలక్ష్మి, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై వేధింపులను అరికట్టేందుకే శక్తి టీమ్స్
### ప్రతి ఒక్క మహిళా "శక్తి యాప్" ను డౌన్లోడ్ చేసుకోవాలి






**చింతూరు ఏ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా**
**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:**

అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా శనివారం తన కార్యాలయంలో శక్తీ టీం ప్రారంభించారు. ఈ సందర్భముగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు, ఆకతాయిల వేధింపులను నియంత్రించేందుకు మరియు మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేకంగా శక్తి టీమ్స్ ను నియమించామన్నారు. రాష్ట్రంలో మహిళల పట్ల ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో నిఘా పెడతామన్నారు. మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు చేపడతారన్నారు. అదనపు ఎస్పీ నోడల్ అధికారిగా ఉన్న ఈ టీమ్స్ లో ఉమెన్ ఎస్సైనేతృత్వంలో ఇద్దరు మహిళా సిబ్బంది, నలుగురు కానిస్టేబుళ్లు మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారన్నారు. ఈ బృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తాయన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ నకు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112/100 కాల్స్ తో సంఘటన స్థలంకు ఈ టీమ్ వెళ్తాయన్నారు. కాల్స్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలనకు చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టేలా దిశానిర్దేశం చేశారు. మహిళలకు రక్షణగా ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ పట్ల ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కల్పించేలా సూచనలు చేశామన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ ఏవిధంగా పని చేస్తుందన్న విషయాన్ని మహిళలకు వివరించేలా టీమ్స్ తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమం లో చింతూరు సచివాలయం మహిళ పోలీసులు అలాగే చింతూరు ఎస్సై రమేష్ పాల్గొన్నారు.

### తాడిపూడి మృతుల కుటుంబాలకు
## ఎంపీ పురందేశ్వరి ఆర్థిక సాయం



**కొవ్వూరు,విశ్వం వాయిస్ న్యూస్:**

కొవ్వూరు నియోజవర్గం తాళ్లపూడి మండలం తాడిపూడిలో మహాశివరాత్రి నాడు గోదావరిలో స్నానానికి వెళ్లి ఐదుగురు యువకులు మరణించిన ఘటనలో మృతుల కుటుంబాల ను రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు,ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి శనివారం ఉదయం పరామర్శించారు.తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఒక్కొక్క కుటుంబానికి రూ 50వేల రూపాయల చొప్పున వ్యక్తిగత ఆర్థిక సాయం అందజేసారు. ప్రభుత్వ పరంగా ఉపాధి కల్పన విషయంలో తగిన చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు ,కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు,బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత , అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కుమార దేవం ఎత్తిపోతల పథకం పరిశీలన...

అనంతరం కుమారదేవం ఎత్తిపోతల పథకంను ఎంపీ పురందేశ్వరి పరిశీలించారు. దీని మరమ్మత్తులకు ఐదు కోట్ల వరకు అవుతుందని ఇరిగేషన్ అధికారులు వివరించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు ఎంపీ సూచించారు.

### జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు
## పరీక్షల మెటీరియల్ వితరణ



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాజానగరం మండలం సంపత్ నగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలు రాయడానికి వెళున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష అట్ట, పెన్ను, పెన్సిల్, స్కేల్, రబ్బర్ వంటి పరీక్షల సామాగ్రిని శనివారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు రాయుడు సూర్య సుందర్ ఆహ్వానం తో ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఏడాది అంతా ఎంతో ఇష్టపడి చదివినది అంతా ఒత్తిడి లేకుండా పరీక్షలలో వ్రాయాలని, ఈ ఏడాది పరీక్షలలో మండలంలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు అసోసియేషన్ తరుపున మంచి బహుమతులు అందజేస్తామని తెలిపారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎస్ఎల్వీ రమేష్, స్కూల్ విద్యార్థులకు సహకరించిన పీఎంపీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పీ దేవానందం,మండల అధ్యక్షులు బుడ్డిగ అప్పారావు, కార్యదర్శి కాపా సత్తిబాబు, కోశాధికారి ఏ నాగేశ్వరరావు, డి వీర్రాజు తదితరులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,కె ఉమ,డి సూరిబాబు, ఎమ్ శ్రీనివాసు లు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర

**అరకులోయ, విశ్వం వాయిస్ న్యూస్:**అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లో అన్ని యాజమాన్యల పాఠశాలల్లో శనివారం స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ మరియు ప్లే కార్డులతో ర్యాలీలు నిర్వహించి నినాదాలు చేశారు. పర్యావరణ పరిరక్షణ -జీవావరణ సంరక్షణ, పచ్చని ఆవరణం -సుస్థిర జీవనం, ఇంకుడు గుంతలు ఏర్పాటు,-యింపైన భవితకు తొడ్పాటు, ప్లాస్టిక్ వాడకం వద్దు.. బంగారు భవిష్యత్తు హద్దు, నీటిని ఆదా చేద్దాం -నీటి వనరులను రక్షిద్దాం, తక్కువ వ్యర్థం -ఆరోగ్యానికి వరం, ప్రకృతిని ప్రేమిద్దాం -భవిష్యత్తును కాపాడుదాం, చేతుల పరిశుభ్రత -ఆరోగ్యానికి భద్రత అనే నినాదాలతో హోరెత్తించారు.



### వినియోగదారుల చట్టాలపై
## అవగాహన కలిగి ఉండాలి

**- డిఎస్వో ఎమ్ నాగాంజనేయులు**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

వినియోగదారుల హక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా పౌర సరఫరాల అధికారి (ఎఫ్ఏసి) ఎం. నాగాంజనేయులు పేర్కొన్నారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో "ప్రపంచ వినియోగదారుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగంజనేయులు మాట్లాడుతూ వినియోగదారులు చట్టాల పై అవగాహన కలిగి , వస్తు నాణ్యత, ప్రమాణాలు పై ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పాఠశాలలు, కాలేజీలు, రైతు బజార్లు తదితర ప్రదేశాలలో వినియోగదారుల హక్కుల పై వినియోగదారుల సంఘాల ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో కన్స్యూమర్ క్లబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతీఒక్కరు చైతన్యం కలిగి మోసాలను అరికట్టేందుకు వినియోగదారుల కమీషన్ లలో ఫిర్యాదు చేసి న్యాయం పొందాలన్నారు. వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, జిల్లా యంత్రాంగం, వినియోగదారుల ఫోరం సిద్ధంగా ఉన్నారన్నారు. జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ వారు వినియోగదారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయ మన్నారు. వినియోగదారులు హక్కుల తోపాటు, బాధ్యతలు కూడా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రోలాజి అసిస్టెంట్ కంట్రోలర్ కె. శామ్యూల్ రాజు, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వి. రుక్కయ్య, జిల్లా విద్యా శాఖ అడిషనల్ డైరెక్టర్ వి. వెంకట రాజు ,నిడదవోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రుద్ర, వైద్య శాఖ డెమో ఎన్. సత్యకుమార్, ఏపిఎస్ఆర్టిసి అసిస్టెంట్ మేనేజర్ ఎం. అజయ్ బాబు,ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు పవన్, విద్యాశాఖ టీవోటీలు కే. స్వామినాధన్, డి. హరిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, విజిలెన్సు కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పిల్లల విజయానికి
## తల్లిదండ్రుల సహాయమే అతిపెద్ద బహుమతి!

**- డా. హిప్నో పద్మా కమలాకర్**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

పిల్లల విజయానికి తల్లిదండ్రుల సహాయమే అతిపెద్ద బహుమతని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా. హిప్నో పద్మా కమలాకర్ అన్నారు.డా.సాంబశివారెడ్డి న్యూరో హాస్పిటల్లో శనివారం పదవతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు కు పలు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులు జీవితంలో కీలకమైన దశలో ఉంటారన్నారు. ఆమె మాట్లాడుతూ, తల్లిదండ్రల ప్రేమ, మార్గనిర్దేశం విద్యార్థులకు మానసిక బలాన్ని అందించ గలదన్నారు. పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే, అంతా కాదు" అని సూచించారు. అది, ఇది చదవాలని అధిక ఒత్తిడి కల్పించకుడదన్నారు. పదే పదే నీకు సరిగ్గా చదవడం రాయడం తెలియదని అనవద్దన్నారు.వారిని ప్రోత్సహించే విధంగా మెలగాలని తెలిపారు. పరీక్షలు జీవితానికి ఒక అంచే కానీ, భవిష్యత్తును నిర్ణయించే ఏకైక అం?శం కావు" అని తెలిపారు.పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించాలన్నారు. వారి బలహీనతలను అర్థం చేసుకుని, ధైర్యం నూరిపోసేలా ప్రవర్తించాలని చెప్పారు. విద్యార్థులను నిర్బంధించడం కంటే, సహాయపడటం ఉత్తమని తెలిపారు. పరీక్ష ఫలితాలకన్నా కృషిని ప్రోత్సహించాలన్నారు. పిల్లలకు ఓపికగా, సహనంతో సమాధానం ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఏ 9390044031 కు ఫోన్ చేసి మాట్లాడ వచ్చని తెలిపారు.

# దేశానికి రక్షణ భద్రత కాంగ్రెస్ తోనే సాధ్యం

### మేడవరపు భద్రందొర ఆధ్వర్యంలో నిడదవోలు కాంగ్రెస్ కమిటి ప్రకటన
### నూతన కమిటీ సభ్యులను అభినందించిన డా. టి కె విశ్వేశ్వర్ రెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

రాజమహేంద్రవరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి అధ్యక్షతన, పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ పర్యవేక్షణలో నిడదవోలు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడవరపు భద్రం దొర ఆధ్వర్యం లో నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ సమీక్ష సమావేశం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో రాహుల్ గాంధీ ఈసారి ప్రధాని అవ్వడం ఖాయమని అలాగే మనమందరం కృషిచేసి రాష్ట్రంలో తొలి మహిళా ముఖ్యమంత్రిగా వైయస్ షర్మిల రెడ్డిని చేసే వరకు అహర్నిశలు కృషి చేయాలని అన్నారు. ఈరోజు దేశంలోని ప్రజలకు గాని, దేశానికి గాని రక్షణ లేకుండా పోతుందని దేశ ప్రజలకి రక్షణ మరియు భద్రతకి ఒక్క కాంగ్రెస్ పార్టీ తో మాత్రమే సాధ్యమన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కూటమి ప్రభుత్వం మాటలు గాలిలో మేడలు కట్టే విధంగా ఉన్నాయి చేతలలో శూన్యం గా ఉన్నాయి అని అన్నారు. పెరవలి మండల అధ్యక్షులుగా బుద్దన లక్ష్మణరావు, నిడదవోలు రూరల్ మండల అధ్యక్షులుగా భావన రమేష్ బాబు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా పిచ్చిరెడ్డి కోటేశ్వరరావు, నిడదవోలు పట్టణ మహిళా అధ్యక్షురాలిగా బట్టు వాసు లక్ష్మి, నిడదవోలు రూరల్ మండల మహిళా అధ్యక్షురాలుగా ముప్పిడి విజయలక్ష్మి, పెరవలి మండలం ఉపాధ్యక్షులుగా మాకా నాగ ఆంజనేయులు, నిడదవోలు రూరల్ ఎస్సీ విభాగ అధ్యక్షులుగా ముప్పిడి వెంకటేశ్వరరావు, నిడదవోలు పట్టణ ఎస్సీ విభాగ అధ్యక్షులుగా పుచ్చకాయల వరప్రసాద్, జిల్లా మైనారిటీ అధ్యక్షులుగా మహమ్మద్ మీర్ రెహమాన్ ఖాన్ లను ఎన్నుకోవడం జరిగింది అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. నిడదవోలు రూరల్ మండల ప్రచార కమిటీ చైర్మన్ గా అరసాడ రాము ని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.

ఈ సందర్భంగా నిడదవోలు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడవరపు భద్రం దొర మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కమిటీలను ఎన్నుకొని వారికి నియామక పత్రాలు ఇచ్చుకున్నామని, నియామక పత్రాలు పొందిన ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి కృషి చేయాలని అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు,మహిళలు,యువత తదితరులు పాల్గొన్నారు.

# మేఘా శుక్లా శ్రమలేని గాంభీర్యం



ఆమె సహజమైన ఆకర్షణను హైలైట్ చేసే ఫోటోషూట్‌లో సరళమైన కానీ హృదయపూర్వకమైన క్యాప్షన్ కూడా ఉంది: "నేను నిన్ను కూడా ప్రేమిస్తున్నాను..." మేఘా శుక్లా లికథల్: ఎ జాక్‌ఫ్రూట్ మిస్టరీలి (2023) చిత్రంలో తన పాత్రకు గుర్తింపు తెచ్చుకుంది. ఆమె అక్టోబర్ 26, 1995 న జన్మించింది మరియు ఇప్పుడు 28 సంవత్సరాలు. లికథల్‌లితో పాటు ఇతర ప్రాజెక్ట్‌లలో కూడా కనిపించింది. ఆమె సినిమా కెరీర్ ఇంకా పెరుగుతూనే ఉంది. లికథల్: ఎ జాక్‌ఫ్రూట్ మిస్టరీలి అనేది 2023 వ్యంగ్య హాస్య నాటకం. అశోక్ మిశ్రా ఈ చిత్రానికి రచన, యశోవర్ధన్ మిశ్రా దర్శకత్వం వహించారు. ఈ చిత్రం మే 19, 2023న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. మేఘా శుక్లా, చక్కదనం మరియు మనోజ్ఞతను ప్రతిధ్వనించే పేరు, ఇటీవల తన అప్రయత్నమైన అందం మరియు విశ్వాసాన్ని సంపూర్ణంగా సంగ్రహించిన మంత్రము గ్ధమైన ఫోటోషూట్‌తో ఆమె అనుచరులను ఆశ్చర్యపరిచింది. ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న చిత్రాలు దయ యొక్క భావాన్ని వెదజల్లుతున్నాయి, శైలి మరియు దుర్బలత్వం రెండింటినీ మిళితం చేసే ఆమె సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయి. ఆమె సహజమైన ఆకర్షణను హైలైట్ చేసే ఫోటోషూట్, సరళమైన కానీ హృదయపూర్వకమైన శీర్షికతో కూడి ఉంది: "నేను నిన్ను కూడా ప్రేమిస్తున్నాను..." ఈ పదబంధాన్ని ఉల్లాసభరితమైన ఇంకా సన్నిహిత వ్యక్తీకరణగా అర్థం చేసుకోవచ్చు, ఆమె తన ప్రేక్షకులతో పంచుకునే లోతైన అనుబంధాన్ని సూచిస్తుంది. మేఘా తన ప్రయాణానికి నిలకడగా మద్దతు ఇస్తున్న తన అనుచరులతో పెరుగుతున్న సంబంధాన్ని అంగీకరిస్తున్నట్లుగా ఉంది.


# తెల్లటి దుస్తులలో సందీప ధర



సందీప ధర స్ఫుటమైన తెల్లటి దుస్తులలో ప్రసరిస్తుంది సందీప ధర్ తన అప్రయత్నమైన శైలిని మరోసారి రుజువు చేసింది, చక్కదనం మరియు దయతో కూడిన అద్భుతమైన తెల్లని దుస్తులలో అడుగు పెట్టింది. మునుపటి తదుపరి సందీప 2010లో హిందీ చిత్రం ఇసి లైఫ్ మేతో తొలిసారిగా నటించింది. ఆమె నటనకు మంచి ఆదరణ లభించింది. ఆమె ఉత్తమ మహిళా అరంగేట్రం కోసం ఫిల్మ్‌ఫేర్ అవార్డుతో సహా అనేక అవార్డులకు ప్రతిపాదనలు అందుకుంది. తరువాత, ఆమె దబాంగ్ 2లో అతిధి పాత్రలో నటించింది. ఈ చిత్రంలో ఆమె నటన ఆమెకు సానుకూల సమీక్షలను సంపాదించింది, ముఖ్యంగా విమర్శకుడు కోమల్ నహ్తా నుండి. గ్లోబల్ బాబా మరియు హీరోపంతిలో కూడా సందీప ప్రేక్షకులను ఆకట్టుకుంది. సందీప ధర్ తన అప్రయత్నమైన శైలిని మరోసారి నిరూపించుకుంది, చక్కదనం మరియు దయతో కూడిన అద్భుతమైన తెల్లని దుస్తులలో అడుగు పెట్టింది. స్ఫుటమైన తెల్లటి ఫాబ్రిక్ ఆమె ప్రకాశవంతమైన అందాన్ని మాత్రమే కాకుండా ఆమె చిక్, మోడ్రన్ సెన్సిబిలిటీని సంపూర్ణంగా పూర్తి చేస్తుంది. ఇది సాధారణ విహారయాత్ర అయినా లేదా ప్రత్యేక కార్యక్రమమైనా, ఈ సమిష్టి సందీప యొక్క ఫ్యాషన్-ఫార్వర్డ్ విధానాన్ని ప్రదర్శిస్తూ అధునాతనతను అందిస్తుంది. సందీప ధర్ తన తాజా పనితో తన అభిమానులను ఎంగేజ్ చేసే లక్ష్యంతో ఉంది మరియు ఆమె దానిని సాధ్యమైనంత సరదాగా చేస్తోంది! సోషల్ మీడియాకు వెళ్లడం ద్వారా, ఆమె తన ప్రాజెక్ట్ అయిన ప్యార్ కా ప్రొఫెసర్‌కి ట్యూన్ చేయమని తన అనుచరులను సరదాగా పిలిచింది: "చెక్ చేయడానికి కాల్ చేస్తున్నాను%౯%. మీరు ఇంకా 'ప్యార్ కా ప్రొఫెసర్' చూశారా?

# విక్రమ్ వీర ధీర శూర టీజర్ !

చియాన్ విక్రమ్ హీరోగా యాక్షన్ రూరల్ యాక్షన్ ఎంటర్టైనర్ గా వస్తున్న సినిమా వీర ధీర శూర. ఈ సినిమాను ఎస్.యు అరుణ్ కుమార్ డైరెక్ట్ చేశారు. సిద్ధార్థ్ తో చిత్తా అదే తెలుగులో చిన్నా గా రిలీజైన సినిమాను డైరెక్ట్ చేసిన ఈ దర్శకుడు ఇప్పుడు విక్రం తో వీర ధీర శూర సినిమా తెరకెక్కించారు. ఈ సినిమాను హెచ్.ఆర్ పిక్చర్స్, రియా శిభు నిర్మించారు. ఈ సినిమాకు సంబందించిన టీజర్ లేటెస్ట్ గా రిలీజ్ చేశారు మేకర్స్. రేషన్ డీలర్ అయిన విక్రమ్ కి పోలీస్ ఆఫీసర్ ఎస్.జె సూర్య మధ్య జరిగే యుద్ధమే వీర ధీర శూర సినిమా కథ అని తెలుస్తుంది. సినిమా టీజర్ లో కథ గురించి పక్కన పెడితే విజువల్స్, బిజిఎం విక్రం యాక్షన్ ఇవన్నీ అదిరిపోయాయి. చాలా రోజుల తర్వాత విక్రం తన మార్క్ సినిమాతో వస్తున్నాడని టీజర్ చూస్తేనే అనిపించింది. తంగళాన్



తో వచ్చి పర్వాలేదు అనిపించుకున్న విక్రం ఈసారి వీర ధీర శూర తో హిట్ టార్గెట్ పెట్టుకున్నాడని అర్థమవుతుంది. సినిమాకు జివి ప్రకాష్ మ్యూజిక్ మరో హైలెట్ అయ్యేలా ఉంది. సినిమా టీజర్ తోనే ఆడియన్స్ లో మంచి పాజిటివ్ బజ్ ఏర్పరచుకున్నారు. చియాన్ విక్రమ్ కు తెలుగులో కూడా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. శివపుత్రుడు, అపరిచితుడు సినిమాల టైం నుంచి విక్రమ్ సినిమాలు తెలుగులో బాగా ఆడాయి. ఐతే ఈమధ్య పూర్తిగా ఫాం కోల్పోయిన ఆయన తిరిగి ఫాంలోకి రావాలని తెగ ప్రయత్నిస్తున్నాడు. సినిమాలో విక్రమ్ తో పాటుగా ఎస్.జె సూర్య, సూరజ్ వెంజరమూడు, దసరా విజయన్ నటిస్తున్నారు. మార్చి 27న రిలీజ్ ప్లాన్ చేసిన ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు. సినిమా టీజర్ చూస్తే విక్రం కోరుకుంటున్న సూపర్ హిట్ దక్కేలానే ఉంది. చియాన్ విక్రం సినిమా అంటే చాలు తెలుగు ఆడియన్స్ ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూసేవాళ్లు. ఐతే ఈమధ్య ఆయన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టాయి. అందుకే విక్రం సినిమా అంటే ఇదివరకు ఉన్నంత బజ్ లేదు. ఐతే వీర ధీర శూర టీజర్ మాత్రం అంచనాలు పెంచేలా ఉంది. సినిమా హిట్ పడితే మాత్రం విక్రం తిరిగి ఫాం లోకి వచ్చినట్టే లెక్క అని చెప్పొచ్చు.

## నాడు బెదిరింపులు...
# నేడు పూలదండలు



వరుణ్ చక్రవర్తి.. టీమ్ ఇండియా నయా సంచలనం.. 33 ఏళ్ల వరుణ్ ఇటీవలి చాంపియన్స్ ట్రోఫీలో అద్భుతంగా రాణించాడు. అతడి మిస్టరీ స్పిన్ ను ఎదుర్కోవడం ప్రత్యర్థి జట్ల బ్యాట్స్ మన్ కు సవాల్ గా మారింది. ఎక్కడ పడి ఎక్కడ తిరుగుతుందో అర్థం కాని బంతికి అడ్డంగా దొరికిపోయారు. వాస్తవానికి వరుణ్ ను అందరూ టి20 బౌలర్ గానే చూశారు. వన్డే ఫార్మాట్ లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో తొలుత ఆడించలేదు. అయితే, పిచ్ లు స్పిన్ కు అనుకూలించడం మొదలయ్యాక టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలివిగా వరుణ్ ను రంగంలోకి దించాడు. అతడు తనదైన బౌలింగ్ శైలితో ప్రత్యర్థుల వెన్నువిరిచాడు. ఆడిన మూడు చాంపియన్స్ ట్రోఫీ వన్డేల్లో 9 వికెట్లు తీశాడు వరుణ్. తొలి చాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ (న్యూజిలాండ్ త్) లోనే 5 వికెట్లు పడగొట్టిన రికార్డును సొంతం చేసుకున్నాడు. ఆస్ట్రేలియాతో సెమీస్ లో రెండు, ఫైనల్లో న్యూజిలాండ్ పై మరో రెండు వికెట్లు తీశాడు. దీన్ని బట్టే వరుణ్ చాంపియన్స్ ట్రోఫీలో ఎలాంటి పాత్ర పోషించాడో చెప్పవచ్చు. కాగా, ఇప్పుడు వరుణ్ చక్రవర్తి లేకుండా టీమ్ ఇండియా వన్డే జట్టును ఊహించలేని పరిస్థితి. అయితే, అలాంటి వరుణ్ కు ఒకప్పుడు భారత్ కు రావొద్దని బెదిరింపులు వచ్చాయట. 2021లో జరిగిన టి20 ప్రపంచ కప్ తర్వాత ఈ పరిస్థితి ఎదురైందట. 2021లో టి20 ప్రపంచ కప్ మ్యాచ్ లు అక్టోబరు 17-నవంబరు 14 మధ్యన జరిగాయి. వాస్తవానికి ఈ టోర్నీని భారత్ నిర్వహించాల్సి ఉండగా కరోనా కారణంగా యూఏఈకి మార్చారు. ఈ ప్రపంచ కప్‌లో 16 జట్లు తలపడ్డాయి. ఆస్ట్రేలియా విజేతగా నిలిచిన ఈ టోర్నీలో.. టీమ్ ఇండియాకు దిగ్గజ క్రికెటర్ ధోనీ మెంటార్ గా వ్యవహరించాడు. కానీ, భారత్ కనీసం సెమీఫైనల్ కు కూడా చేరలేదు. దీంతో ఆటగాళ్లపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. అప్పుడే వరుణ్ కూ బెదిరింపులు వచ్చాయి. చెన్నై చేరుకున్నాక తనను ఇంటివరకు ఫాలో అయ్యారని, నమ్మకంతో జట్టుకు ఎంపిక చేస్తే దానిని నిలబెట్టుకోలేకపోయాననే వేదన వెంటాడిందని వరుణ్ చెప్పుకొచ్చాడు.

# ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ టైటిల్ గెలిచేదెవరు ?



ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2025 ఫైనల్ మ్యాచ్ ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య నేడు(శనివారం) ముంబైలోని బ్రబోర్న్ స్టేడియంలో జరగనుంది. ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభం కానుంది. లీగ్ దశలో ఢిల్లీల క్యాపిటల్స్ అగ్రస్థానంలో ఉండగా.. ఎలిమినేటర్ లో గుజరాత్ జెయింట్స్ ను ఓడించి ముంబయి ఇండియన్స్ ఫైనల్ కు చేరుకుంది. ఈ టోర్నీలో రెండు జట్లు అద్భుతంగా రాణించాయి. ఫిబ్రవరి 14న ప్రారంభమైన ఈ ప్రీమియర్ లీగ్‌లో ఆరు జట్లు పాల్గొన్నాయి. చివరకు ఢిల్లీ, ముంబై జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు వరుసగా మూడోసారి ఫైనల్స్ కు చేరుకోవడం గమనార్హం. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మూడు సీజన్లు జరగగా.. మూడింటిలోనూ పాయింట్ల పట్టికలో ఢిల్లీ టాప్ లో నిలిచింది. డబ్ల్యూపీఎల్(ఉమెన్స్ ప్రీమియర్ లీగ్) ఆరంభ సీజన్ లో ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ జట్లు ఫైనల్స్ కు చేరుకోగా ముంబై విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సారి ముంబైపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలని ఢిల్లీ భావిస్తోంది. గతేడాది జరిగిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ఫైనల్స్ లోనూ ఢిల్లీ క్యాపిటల్స్ ఫైనల్ కు చేరుకుంది. బెంగళూరు-ఢిల్లీ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఆర్సీబీ విజయం సాధించింది. వరుసగా మూడో సారి ఫైనల్ కు చేరుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ముంబైతో ఆడనుంది. ఈ మ్యాచ్ ముంబై వేదికగా జరుగుతుండడంతో ముంబై ఇండియన్స్ హాట్ ఫేవరెట్ గా బరిలోకి దిగనుంది. ఈ ఏడాదైనా కప్ ను సాధించాలని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కసితో బరిలోకి దిగుతోంది. మరి ఏ జట్టు గెలుస్తుందో వేచి చూడాల్సిందే.


**ఫైనల్ పిచ్ ఎలా ఉంది? :** ముంబైలో బ్రబోర్న్ స్టేడియంలోని పిచ్ మంచి బౌన్స్, పేస్ ను అందిస్తుంది. ఈ పిచ్ అధిక స్కోరింగ్ మ్యాచ్ లకు అనుకూలంగా ఉంటుంది. ప్రారంభంలో బ్యాటర్లకు సహాయం లభిస్తుంది. కానీ తర్వాత బౌలర్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. రెండు జట్ల బ్యాటర్లు ప్రస్తుతం చెలరేగుతుండడంతో ఫైనల్ లో భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉంది.

**రెండు జట్లలోనూ స్టార్ ఆటగాళ్లు :** ఫైనల్ లో తలపడుతున్న రెండు జట్లలోనూ స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ జట్టులో 493 పరుగులు చేసిన నాట్ స్కీవర్ బ్రంట్ ఉన్నారు. హేలీ మాథ్యూస్ 17 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ గెలుచుకుంది. మెగ్ లానింగ్ నేతృత్వంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో షెఫాలీ వర్మ విధ్వంసక బ్యాటింగ్, జెస్ జోనాసెన్, శిఖా పాండే ఆల్ రౌండ్ సామర్థ్యం ఉన్నాయి.

**బ్రబోర్న్ స్టేడియం గణాంకాలు ఇలా.. :** బ్రబోర్న్ స్టేడియం రికార్డుల గురించి మాట్లాడుకుంటే.. ఇక్కడ ఇప్పటివరకు 12 మ్యాచ్ లు జరిగాయి. ఈ స్టేడియంలో మొదట బ్యాటింగ్ చేసిన జట్టు 6 మ్యాచ్ లలో గెలిచింది. అయితే తర్వాత బ్యాటింగ్ చేసిన జట్టు కూడా 6 మ్యాచ్ లలో గెలిచింది. ఈ స్టేడియంలో అత్యధిక స్కోరు 209 పరుగులు. ఈ స్టేడియంలో ప్రతిసారి 150 కంటే పెద్ద స్కోర్లే నమోదయ్యాయి. అంటే ఈ సారి కూడా భారీ స్కోర్లను ఆశించవచ్చు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

# సానియా మీర్జాకి పాకిస్థాన్ అంటే చాలా ఇష్టం!



భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అక్కడ అతనికి ఇష్టమైన పాకిస్థాన్ నగరం గురించి ఒక ప్రశ్న అడిగారు. తనకు పాకిస్థాన్‌లోని అన్ని నగరాలు ఇష్టమని, అయితే తనకు ఒక ప్రత్యేక నగరం అంటే చాలా ఇష్టమని సానియా చెప్పింది. షోయబ్ మాలిక్ (మాజీ భర్త)కి పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్‌లో ఇల్లు ఉందని, ఆమె తరచుగా అక్కడే గడిపేదని సానియా చెప్పింది. ఈ నగరంలో, అతను తన తల్లిని తరచుగా కలుస్తాడు, అంటే అతనికి చాలా ఇష్టం. సానియాకు, సియాల్‌కోట్ కేవలం నగరమే కాదు, ఆమె తన కుటుంబంతో ఎక్కువ సమయం గడపగలిగే ప్రదేశం, ఇది ఆమెకు మానసిక ప్రశాంతతను ఇస్తుంది. సానియా యొక్క ఈ ప్రకటన పాకిస్తాన్‌తో ఆమెకు ఉన్న లోతైన భావోద్వేగ సంబంధాన్ని చూపిస్తుంది. అయితే, ఇప్పుడు సానియా మరియు షోయబ్ మాలిక్ విడాకులు తీసుకున్నారు మరియు ఇద్దరూ తమ వ్యక్తిగత జీవితంలో బిజీగా ఉన్నారు. ఇంతకుముందు, సానియా మీర్జా రంజాన్ మాసంలో ఉపవాసం ఉండగా ఆశ్చర్యకరమైన పోస్టును పంచుకున్నారు. ఆమె యొక్క ఈ పోస్ట్ ఆమె క్రమశిక్షణకు ఉదాహరణగా మాత్రమే కాకుండా, ఆమె తన ఫిట్‌నెస్ పట్ల ఎంత అంకితభావంతో ఉందో కూడా చూపిస్తుంది. వన్‌ఇండియా హిందీ సానియా మీర్జా ఇఫ్తార్ తర్వాత జిమ్‌లో కష్టపడి పని చేస్తూ కనిపించింది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com